అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

సోమవారం 03 ఏప్రిల్ 2023



బీజేపీకి హటావో దేశ్‌కో బచావో

నవతెలంగాణ-తిరుమలగిరి

బీజేపీకో హటావో దేశ్ కో బచావో సీపీఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 119 నియోజకవర్గాలలో ఇంటింటికి సీపీఐ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నా చంద్రశేఖర్ తెలిపారు.ఆదివారం తిరుమలగిరిలో తుంగతుర్తి నియోజకవర్గ స్థాయి సమావేశంలో మాట్లాడారు.మతతత్వ బీజేపీకి వ్యతిరేకంగా లౌకికవాద పార్టీల సమ్మేళనంతో అంబేద్కర్ రాజ్యాంగ ఆశయాలను భారత కమ్యూనిస్టు పార్టీ కొనసాగిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు అనంతుల మల్లేశ్వరి, జిల్లా కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఎల్లాంల యాదగిరి, రైతుసంఘం జిల్లాగౌరవ అధ్యక్షులు మూడుగండ్ల లక్ష్మయ్య, నూతనకల్ మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్ పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షా కేంద్రాలు ఏర్పాటు

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలకేంద్రంలో జరిగే పదోడతరగతి పరీక్షలకు మండలంలో మొత్తం 03 పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేశామని ఎంఈఓ జంగిటి కృష్ణ అన్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 183 మంది విద్యార్థులు,తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 200 మంది విద్యార్థులు,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 134 మంది విద్యార్థులు,మొత్తం 527 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారన్నారు.పరీక్షాకేంద్రాల వద్ద 144సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.

తెలంగాణ వీరత్వానికి ప్రతీక సర్వాయి పాపన్నగౌడ్

- **విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి**

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



బహుజన బాంధవుడు సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు.సర్వాయి పాపన్న యావత్ తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమన్నారు.ఆదివారం సూర్యాపేట కలెక్టరేట్ లో సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 313వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు.తెలంగాణ ప్రభుత్వం పాపన్న వర్ధంతి నిర్వహించడం ద్వారా వెనుకబడిన వర్గాలకు సిఎం కేసీఆర్ సముచిత గౌరవం కల్పిస్తున్నారని తెలిపారు.ఆత్మగౌరవం కోసం వివక్ష, దురభిమానాలకు వ్యతిరేకంగా పోరాడుతూ సర్వాయి పాపన్న స్ఫూర్తిని తెలంగాణ ప్రభుత్వం కొనసాగిస్తోందన్నారు.అనంతరం పాపన్న జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వమే నిర్వహిస్తుండడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీసీ,బహుజన సంఘాల ప్రతినిధులు మంత్రిని సత్కరించారు.

గౌడ భవనానికి త్వరలో శంకుస్థాపన

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా గౌడ బంధువులకు మంత్రి జగదీశ్‌రెడ్డి తీపి కబురు అందించారు.వారం,పది రోజుల వ్యవధిలోనే రెండు కోట్ల రూపాయలతో గౌడ భవన్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామన్నారు.ఈ మేరకు ఎకరం నుండి రెండెకరాల వరకు స్థల సేకరణ చేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు.మంత్రి ప్రకటనతో గౌడసోదరులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఎస్.వెంకట్రావ్, అడిషనల్ కలెక్టర్ పాటిల్ హేమంత్‌కేశవ్, జిల్లా పరిషత్ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకట్ నారాయణగౌడ్, గ్రంధాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్,మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, వైస్‌చైర్మెన్ పుట్ట కిశోర్, కౌన్సిలర్లు రాపర్తి శ్రీనివాస్‌గౌడ్, ఎలిమినేటి అభయ్, భరత్ మహాజన్, భాషామియా, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వైవీ, పట్టణ ప్రధానకార్యదర్శి బూర బాలసైదులుగౌడ్, రాష్ట్ర నాయకులు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్,చిన శ్రీరాములు, బైరువెంకన్నగౌడ్, రామగిరి నగేష్, కక్కిరేణి నాగయ్యగౌడ్, రాపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేటి నుంచి 'పది' పరీక్షలు

- **227 పరీక్ష కేంద్రాలు.. 40,861 మంది విద్యార్థులు**
- **ఉమ్మడి జిల్లాలో ఏర్పాట్లు పూర్తి**
- **144 సెక్షన్ అమలు**

నవతెలంగాణ-మిర్యాలగూడ

నేటి నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈనెల 13 వరకు పరీక్షలు జరగనున్నాయి. గతంలో పదోతరగతులో 11 పేపర్లు ఉండగా ఈ ఏడాది 6 పేపర్లకు కుదించారు. నేటి నుంచి ప్రారంభంపై ఈ నెల 13వ తేదీన పరీక్షలు పూర్తి అవుతాయి. అంటే పది రోజులపాటు పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష జరగనుంది. దీనికి గాను ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 227 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. 40,861 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేందుకు జిల్లాల వారిగా యంత్రాంగం ఏర్పాటు పూర్తి చేశారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయనున్నారు. పరీక్ష పూర్తి అయ్యేంతవరకు జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఆదేశించారు. కేంద్రాలలో తాగునీరు, విద్యుత్, వైద్య సేవలు అందుబాటులో ఉంచనున్నారు.

పరీక్షలు జరిగే షెడ్యూల్ ఇదే

పదో తరగతి పరీక్షల షెడ్యూల్ ప్రభుత్వం ప్రకటించింది. ఏప్రిల్ 3న మొదటి లాంగ్వేజ్ తెలుగు, ఈనెల 4న సెకండ్ లాంగ్వేజ్ హిందీ, 6న ఇంగ్లీష్, 8న గణితం 10న సామాన్య శాస్త్రం, 11న సాంఘిక శాస్త్రం, 12న ఓరియంటల్ పేపరు ఒకటి, రెండు పరీక్షలు జరుగుతున్నాయి. సామాన్య పరీక్షకు రెండు పేపర్లు ఇవ్వనున్నారు. రెండవ పేపర్‌కు 20 నిమిషాల సమయం గ్యాప్ ఇచ్చి అదనంగా 20 నిమిషాలు పరీక్ష రాసేందుకు అవకాశం కల్పిస్తారు. చివరి 15 నిమిషాలలో బిగ్ పేపర్ ఇస్తారు.



కనీస వసతులు ఏర్పాటు

పది రోజులు పాటు జరిగే పరీక్షలకు విద్యార్థుల్లో ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేందుకు అనువుగా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆయా జిల్లా కలెక్టర్లు విద్యాధికారుల ఆదేశానుసారం పరిసి కేంద్రాలలో గదుల్లో వెలుతురుండే విధంగా ఏర్పాటు చేశారు. చల్లని గాలి వచ్చే విధంగా ఫ్యాన్లు ఏర్పాటు చేయగా కిటికీలు తెరిచి ఉంచే విధంగా చర్యలు చేపట్టారు. పరిశి కేంద్రాల వద్ద స్వచ్ఛమైన మంచినీరు అందుబాటులో ఉంచనున్నారు. ప్రస్తుతం ఎండలు ఎక్కువగా ఉండడం వల్ల విద్యార్థులు వడదెబ్బకు గురికాకుండా అన్ని పరీక్ష కేంద్రాల్లో ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచానున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు పరీక్ష సమయానికి ముందే గ్రామాల్లో ఆర్టీసీ బస్సులు వచ్చే విధంగా అధికారులను ఆదేశించారు. విద్యార్థులను సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేర్చే విధంగా సూచనలు చేశారు. పరీక్ష కేంద్రాలలో ప్రతిరోజు పారిశుద్ధ చర్యలు చేపట్టనున్నారు. పరీక్ష పూర్తి అయ్యేంత వరకు జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రానికి గంట ముందే విద్యార్థులు చేరుకోవాలని, ఆ విధంగా విద్యార్థులను సంసిద్ధం చేయాలని తల్లిదండ్రులను ఉపాధ్యాయులను సూచించారు. విధులు నిర్వహించే ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేయాలని అధికారులు ఆదేశించారు

జిల్లాల వారీగా పరీక్షా కేంద్రాలు... హాజరయ్యే విద్యార్థులు		
జిల్లా పేరు	పరీక్షాకేంద్రాలు	విద్యార్థులు
నల్లగొండ	107	19,414
సూర్యాపేట	69	12,386
యాదాద్రి	51	9061
మొత్తం	227	40,861

ఏర్పాట్లు పూర్తి....

బిక్షపతి (జిల్లా విద్యాధికారి, నల్లగొండ)

పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాటు చేశాం. పరీక్ష కేంద్రాల్లో కనీసం వసతులు కల్పిస్తున్నాం. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా చర్యలు తీసుకోబోతున్నాం. పరీక్షల్లో అవకతవకలు జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాం. విధులు నిర్వహించే ఉపాధ్యాయులు బాధ్యతగా పనిచేయాలి. పరిసి కేంద్రాల్లో సెల్‌ఫోన్‌లో అనుమతించబడవు. పరీక్ష పూర్తయింతవరకు జిరాక్స్ సెంటర్లు మూసివేయాలి. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు గంట ముందే చేరుకోవాలి. సమయానికి ముందే పరీక్ష కేంద్రాలకు విద్యార్థులను అనుమతిస్తారు.



గుండెకాయ లాంటిది కొలనుపాక గ్రామం

- **ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీత**
- **డీసీసీబీ చైర్మెన్ గొంగిడిమహేందర్‌రెడ్డి**

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గంలోనే కొలనుపాక గ్రామం గుండెకాయ లాంటిదని, కేవలం ఒక గ్రామానికి 30 కోట్లతో అభివృద్ధి చేశామని ఆలేరు శాసన సభ్యురాలు,ప్రభుత్వ విప్పు గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి ,మాజీ మంత్రివర్యులు మోత్కుపల్లి నర్సింహులు, డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి,ఎమ్మెల్సీ జిల్లా ఇన్‌చార్జి యాదిరెడ్డి అన్నారు.ఆదివారం మండలకేంద్రంలోని బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని వారు మాట్లాడుతూ మతతత్వ బీజేపీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని రాష్ట్రంలోని రైతుల మోటార్లకు పెట్టాలని పలు షరతులు విధించిందని, ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రం పెట్టేదే లేదని తెగేసి చెప్పారన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. పదిమంది సీఎంలను చూశామని, అన్ని వర్గాల ప్రజల కోసం పనిచేసేది కేసీఆర్ మాత్రమేనని వివరించారు.కొలనుపాక గ్రామానికి గత ప్రభుత్వాలు చేయలేని అభివృద్ధి బీఆర్ఎస్ చేసిందన్నారు 2014 సంవత్సరంలో ఆలేరులో శాసనసభ్యులుగా ఎన్నికైన నుండి రూ.6 కోట్లతో ఆలేరు నుండి కొలనుపాక గ్రామానికి బీటీరోడ్డు వేశామన్నారు గ్రామంలో మినీట్యాంక్ బండ్‌ను రూ.ఐదు కోట్లతో అభివృద్ధి చేశామన్నారు.సోమేశ్వర దేవాలయానికి రెండు కోట్లు నిధులు మంజూరు చేశామన్నారు.రూ.17 లక్షలతో గ్రామపంచాయతీ భవనం నిర్మించామన్నారు.రూ.9 లక్షలతో బీసీ కమ్యూనిటీ హాలు,రూ.5లక్షలతో గౌడసంఘం భవనం,రూ.10 లక్షలతో రైతు భవనం నిర్మాణం చేశామన్నారు.రూ. రెండు కోట్లతో బైరం నగరం నుండి కొలనుపాక రోడ్డుకు బీటీ రోడ్డు వేశామన్నారు.రూ.15 కోట్లతో కొలనుపాక నుండి నమిలకు బిటి రోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు. డిసిసిబి చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటికి తెలంగాణ సంక్షేమ పథకాలు చెందిందన్నారు రైతులకు రైతుబంధు ఇస్తున్న ఘనత సీఎంకేసీఆర్‌కే దక్కిందన్నారు.దేశంలో ఎక్కడా లేని రైతుబంధు పథకం తెలంగాణ రాష్ట్రంలో ఉండడంతో పక్కన ఉన్న మహారాష్ట్ర,కర్నాటక రాష్ట్రాలు మా రాష్ట్రంలో పథకాలు ఏర్పాటు చేయాలని సీఎం కేసీఆర్‌ను వేడుకుంటున్నాయన్నారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి,జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, మోటకొండూరు జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, మండలఅధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మెన్ మొగులగాని మల్లేశం, వైస్‌చైర్మెన్ చంద్రకళ, డైరెక్టర్ నర్సింహులు ,మల్లేష్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మామిడాల నర్సింహులు, యువజన విభాగం మండల అధ్యక్షులు ఐలి కృష్ణ,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు బక్క రాంప్రసాద్ ,మాజీ ఎంపీపీ అనసూర్య, విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు భానుచందర్,మండల సెక్రెటరీ జనరల్ రచ్చ రామనర్సయ్య , సర్పంచ్ లక్ష్మి ప్రసాద్‌రెడ్డి, నాయకులు సంతోష్,దూసరి గణేష్, సొంటెం మహేష్, నరేందర్,కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గ నగాని శంకర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు బోట్ల పరమేశ్వర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకంటి రవీందర్, శంకర్,మొరిగాడి ఇందిరా, సీస మహేశ్వరి,పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, చిన్ని శివ మల్లు, ముదిగొండ శ్రీకాంత్, ఘనగాని నరసింహులు, జూకాంటి ఉప్పలయ్య, బింగి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌సీఐ హమాలీ వ్యవస్థాపక అధ్యక్షుడు తులసీరాం మృతి



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మిర్యాలగూడ హమాలి కార్మిక సంఘం వ్యవస్థాపకులు మాలోతు తులసి రామ్ నాయక్(85) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఎఫ్‌సీఐ కార్మిక సంఘం మాజీ అధ్యక్షులుగా, సుదీర్ఘకాలం పాటు కార్మికుల పక్షాన పోరాటం చేసిన ఆయన ఎఫ్‌సీఐ కార్మికుల డైలీ పేమెంట్ సిస్టం డీపీఎస్ కోసం ఢిల్లీ, మద్రాస్ వరకు పోరాటం చేసి సాధించారు. పోరాట యోధుడు మాలోతు తులసిరామ్ మృతి విషయం తెలుసుకొని మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లామోతు భాస్కర్‌రావు, డీసీసీ అధ్యక్షులు కేతవత్ శంకర్ నాయక్, తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బంజారా సంఘం రాష్ట్ర నాయకులు దీరవత్ స్కైలాబ్ నాయక్,బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోతు దశరథ నాయక్, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు గడుగోజు ఏడుకొండలు పాల్గొని పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవీందర్ నాయక్, రవితేజ నాయక్, మక్ల నాయక్, భీమ్లా నాయక్, లాలూ నాయక్ బిచ్చ నాయక్, ఏవోలు కళ్యాణ్ చక్రవర్తి సైదా నాయక్, పార్వతి చౌహన్, హార్టికల్చర్ ఆఫీసర్ రవి నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

బహుజన విప్లవవీరుడు సర్దార్ సర్వాయి పాపన్న



- **కల్లు గీతకార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు**

నవతెలంగాణ-సూర్యాపేట

కష్టజీవులను ఏకం చేసిన బహుజన విప్లవ వీరుడు, కష్టజీవుల రాజ్యాన్ని స్థాపించిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు.ఆదివారం స్థానిక సంఘం కార్యాలయంలో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వాయి పాపన్న 313వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.నేడు అధికారం కార్పొరేట్ చేతుల్లోకి వెళ్లిపోయిందన్నారు. దానిని కష్టించి పని చేసే బహుజనులు, శ్రమజీవులు లాక్కొని బహుజన రాజ్యం స్థాపించడమే సర్దార్ సర్వాయి పాపన్నకు అర్పించే నిజమైన నివాళి అని తెలిపారు. ఒక సామాన్యమైన కల్లుగీత కార్మిక కుటుంబంలో పుట్టిన పాపన్న తన మిత్రులతో కలిసి సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి రాజ్య స్థాపన చేశారని కొనియాడారు.గోల్కొండ కోటని జయించి పరిపాలన సాగించారని, మంచి పరిపాలనా అధ్యక్షుడిగా చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు.కుల, మత భేదాలు లేకుండా అందర్ని కలుపుకొని పోయారని, గ్రామీణ దేవతలను ఆరాధించారని అందుకే పాపన్న స్ఫూర్తితో నేటితరం పనిచేయాలని, బహుజన రాజ్యం కోసం పోరాడాలన్నారు. దేశంలో పరిపాలిస్తున్న బీజేపీ సర్కార్ బహుజనులను విస్మరిస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేతి వృత్తులను ఆధునికరించి వృత్తులను కాపాడాలని పేర్కొన్నారు. డాక్టర్ అంబేద్కర్ సారధ్యంలో రచించిన రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని, మత సామరస్యం, సామాజిక న్యాయం, ప్రజా స్వామ్య పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సీనియర్ నాయకులు అబ్బ గాని బిక్షం, జిల్లా సహాయ కార్యదర్శి ఉయ్యాల నగేష్ ,జిల్లా ఉపాధ్యక్షులు బట్టిపల్లి నాగమల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు పోలిశెట్టి సైదులు, కారంగుల సైదమ్మ, సోమ గాని మల్లయ్య, వెంకన్న ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



అండర్ పాస్ కోసం మూడో రోజు దీక్ష

నవతెలంగాణ-ఆలేరుటౌన్

నియోజకవర్గ కేంద్రమైన ఆలేరు పట్టణ మున్సిపాలిటీలో అసంపూర్తిగా నిలిచిపోయిన రైల్వే అండర్ పాస్ అప్రోచ్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష కార్యక్రమం ఆదివారంతో మూడవరోజు కొనసాగింది.దీక్షలో కూర్చున్న బిజెపి పట్టణ కార్యదర్శి కుడికాల మురళి, తేరాల రాజేశ్వర్, జూకంటి సిద్దులుకు పూలమాలలేసి దీక్షను అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బడుగు జహంగీర్ అండర్‌పాస్ సాధన కమిటీ కోఆర్డినేటర్ బందెల సుభాష్ లు ప్రారంభించారు.

పెంచిన మందుల ధరలను వెంటనే తగ్గించాలి

- **సీఐటీయూ డిమాండ్**

నవతెలంగాణ-మిర్యాలగూడ

కేంద్ర ప్రభుత్వం మెడిసిన్‌పై పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి ఆదివారం సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. 800 రకాల మందులపై 12 శాతం ధరలు పెంచడంతోపాటు ఐదు శాతం జీఎస్టీ విధించడం సరైన కాదన్నారు. ప్రధానంగా ధీర కాలిక వ్యాధులైన షుగర్ బీపీ క్యాన్సర్ ఇతర వ్యాధుల కోసం ఉపయోగించే మందుల ధరలను పెంచడం సామాన్య ప్రజలపై భారంపడుతుందని తెలిపారు. ఇప్పటికే పెరిగిన నిత్యవసర ధరలతో అల్లాడుతున్న సామాన్య ప్రజలపై మెడిసిన్ ధరలు పెరగడం మరింత భారంగా మారిందని పేర్కొన్నారు. జీవించడం కోసం అనేక కష్టాలు పడుతున్న సామాన్యులు ఆరోగ్యాలు కాపాడుకోవడం కోసం మరింతగా కష్టపడాల్సి వచ్చిందని వాపోయారు. మోడీ ప్రభుత్వం చివరికి రోగులపై కూడా పనులు విధించడం సరైనది కాదన్నారు. ప్రజలపై పన్నుల భారం మోపడమే ప్రధాని మోడీ లక్ష్యంగా పెట్టుకున్నాడని అలాంటి కేంద్ర ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పెంచిన మెడిసిన్ ధరలను వెంటనే తగ్గించాలని, నిత్యవసర వస్తువుల ధరలు కూడా అదుపులో పెట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు..

ఉచిత మెగా వైద్యశిబిరం

నవతెలంగాణ-మఠంపల్లి



మఠంపల్లి మండలంలోని చౌటపల్లిలో మైహోమ్ ఇండస్ట్రీస్ ప్రయివేట్ లిమిటెడ్ మేళ్లచెరువు వారి సహకారంతో ఆదివారం ఉచిత మెగావైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పరిశ్రమ హెడ్ శ్రీనివాసరావు, పర్సనల్ జీఎం నాగేశ్వర రావులు మాట్లాడుతూ పరిశ్రమ పరిధిలోని గ్రామాల అభివృద్ధిలోను కల్చర్ ఆక్టివిటీస్ లోను, ఉచిత మెగావైద్య శిబిరాల నిర్వహించడంలోనూ మైహోమ్ ఇండస్ట్రీ ప్రయివేట్ లిమిటెడ్ యాజమాన్యం ముందుంటుందన్నారు. మధుమేహం, స్త్రీలసంబంధించిన వ్యాధులు, గుండె, అధికరక్తపోటు, కీళ్ల, నరాలజబ్బులకుప్రముఖ వైద్యులు ఖమ్మం క్యూర్ హాస్పిటల్ స్పెషలిస్ట్ డాక్టర్ల ఎండీ జనరల్, అర్థో, చిన్నపిల్లల నిపుణులు, గైనకాలజిస్ట్‌ల పర్యవేక్షణలో జరిగాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణవేణి నరేష్, ఎంపీటీసీ సైదాకుమారి కాశయ్య, ఉపసర్పంచ్ ఆదిలక్ష్మి నాగిరెడ్డి, మాజీ ఎంపీపీ లక్ష్మీ వెంకట్ నారాయణ, మైహోమ్ పరిశ్రమ అధికారులు జగన్నాధ రావు, రత్నం, శ్రీహరి, హెల్త్ ఆఫీసర్ శ్రీనివాసరావు, కార్యదర్శి వల్లపు దాసు కవిత, బిఆర్ఎస్ మండల నాయకులు బేత శివారెడ్డి, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, ఆశవర్కర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ ప్రముఖులకు శాలువాతో సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



మండలకేంద్రంలో ఆదివారం బీఆర్ఎస్ కార్యకర్తలు, పట్టణానికి చెందిన ప్రజాప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, గొంగిడి మహేందర్‌రెడ్డికి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులుకు,ఎమ్మెల్సీ యాదవరెడ్డికి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డికి శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు బొట్ల పరమేశ్వర్, జిల్లా గ్రంథాలయాల డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, మాజీ సర్పంచ్ చింతకింది మురళి, వార్డు కౌన్సిలర్ బేతి రాములు, పోరెడ్డి శ్రీనివాస్, పత్తి వెంకటేష్, సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలి

భువనగిరి :ఏప్రిల్ 5న భారత మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిబాపూలే జయంతి, ఏప్రిల్ 14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్‌అంబేద్కర్ జయంతి కార్యక్రమాలను జయప్రదం చేయాలని మహనీయుల జయంతి ఉత్సవాలకమిటీ కన్వీనర్ బండారు రవి వర్ధన్ కోరారు. ఆదివారం ఏప్రిల్ 5వ తేదీ నుండి 13వ తేదీ వరకు అంబేద్కర్ విగ్రహం వద్ద రోజువారి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ఏప్రిల్ 14న భీమ్‌యాత్ర జయప్రదం చేయాలని ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లాకేంద్రంలోని డాక్టర్‌బీఆర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జయంతి ఉత్సవాల కమిటీ కన్వీనర్ బండారు రవివర్ధన్, మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులు,మాజీ మున్సిపల్ చైర్మెన్ బర్రె జహంగీర్, బట్టు రామచంద్రయ్య, 26వ వార్డు కౌన్సిలర్ ఈరపాక నర్సింహ, ఇటుకల దేవేందర్, బర్రె ప్రమీల, బర్రె సుదర్శన్,కర్తల శ్రీనివాస్,బానోత్ భాస్కర్‌నాయక్, సిర్పంగశివలింగం, బట్టు మురళి, క్యాసాగళ్ల చందు,సిల్వే రమేశ్, ఎర్రమహేష్, దర్గాయి గణేష్, పాశం జనార్ధన్,చీదరకంటి సిద్ధులు, కొల్లూరి హరీష్ పాల్గొన్నారు.

టోల్ ధరలను ఉపసంహరించుకోవాలి

నవతెలంగాణ-కోదాడరూరల్



కేంద్ర ప్రభుత్వం పెంచిన టోల్ చార్జీలతో లారీ యజమానులు తీవ్రంగా నష్టపోతున్నారని పెంచిన టోల్ చార్జీల నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రామినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. టోల్ చార్జీల పెంపునకు నిరసనగా ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్‌ని కలిసి లారీ యజమానుల సమస్యలను వివరిస్తూ సమస్యలను పరిష్కరించాల్సిందిగా వినతిపత్రం అందజేశారు. కరోనా మహమ్మారితో, రోజురోజుకు పెరుగుతున్న ఇంధన ధరలతో రవాణా రంగం పూర్తిగా అతలాకుతలమైందని, ఇప్పుడిప్పుడే కోలు కుంటున్నా రవాణారంగంపై టోల్ చార్జీల పేరిట కేంద్ర ప్రభుత్వం మోయలేని భారం మోపడం సరైనది కాదన్నారు. టోల్ చార్జీలకే అధిక మొత్తంలో చెల్లిస్తున్నామని లారీ ఫైనాన్స్ కట్టడం కూడా సాధ్యం కావట్లేదు అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన టోల్ ధరలను వెంటనే ఉపసంహరించుకునేలా ఒత్తిడి తీసుకురావాలన్నారు. లేనిపక్షంలో రవాణా రంగ యజమానులు, కార్మికులతో కలిసి దేశవ్యాప్తంగా ఐక్య పోరాటాలు చేస్తామన్నారు.

మెరుగైన వైద్యం అందించేందుకు భరోసా

నవతెలంగాణ-నకిరేకల్



బాధితునికి మెరుగైన వైద్యం అందించేందుకు తన వంతు కృషి చేస్తానని బీజీ ఆర్ ఫౌండేషన్ చైర్మెన్ బచుపల్లి గంగాధర్‌రావు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని మంగళపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గాదరి సైదులు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయనను పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తక్షణ సహాయంగా రూ .10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట ఉప సర్పంచ్ చింతల శ్రీను, నాయకులు బుల్లెద్దు లక్ష్మయ్య, పెదమాల రామచంద్రు, బీజీఆర్ సైన్యం ప్రతినిధులు ఉన్నారు.



అనుదినం జనపక్షం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

టెన్త్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

నవతెలంగాణ-పెద్దవూర

రేపటి నుండి జరిగే పదవ తరగతి పరీక్షల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా నిర్వహించాలని బీసీ విద్యార్థి సంఘం సాగర్ నియోజకవర్గ అధ్యక్షులు జోగు రమేష్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో నవతెలంగాణతో ఆయన మాట్లాడారు. మండలంలో 10వ తరగతికి సంబంధించి 4 పరీక్షా కేంద్రాల్లో 750 మంది విద్యార్థులు ఉదయం 9.30 గంటల నుండి 12.30 నిమిషాల వరకు పరీక్షలు రాస్తున్న నేపథ్యంలో సంబంధిత అధికారులకు కేటాయించిన విధులు బాధ్యతాయుతంగా నిర్వహించాలని కోరారు.పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ చేయడంతో పాటు డి ఫ్లయింగ్ స్క్వాడ్ లనబీనియమించాలని రెవిన్యూ అధికారులను కోరారు. అన్ని వసతులు కల్పించాలని కోరారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.

యువతరం...సేవా మార్గం

- గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు
- అవగాహన కల్పిస్తున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు
- నిరుద్యోగంపై సర్వే



నవతెలంగాణ-మిర్యాలగూడ

చదువు... ఉద్యోగం... సంపాదన... అనే ధోరణిలో ఉండే విద్యార్థులకు సేవ మార్గంలో నడిచేందుకు జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) అవకాశం కల్పిస్తుంది. విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల పెంపొందించడంతో పాటు గ్రామీణ ప్రజల జీవన స్థితిగతులపై అధ్యయనం చేసేందుకు ఈ ప్రత్యేక శిబిరాలు దోహదపడుతున్నాయి. ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి గ్రామీణ ప్రాంత ప్రజలకు అనేక సమస్యల పరిష్కారం కోసం అవగాహన కల్పిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న మూఢనమ్మకాలను రూపుమాపేందుకు విద్యార్థులు కృషి చేస్తున్నారు. పచ్చదనం, పరిశుభ్రత, అంటువ్యాధుల నివారణ, సామాజిక అంశాలపై అవగాహన, హరితహారం అక్షరాస్యత స్వచ్ఛభారత్ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్వహణ ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, వాననీటి సంరక్షణ, ఓటు హక్కు నమోదు, సైబర్ నేరాల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. నిరుద్యోగ యువతపై సర్వే చేస్తున్నారు. మిర్యాలగూడ పట్టణంలోని కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు గత వారం రోజుల క్రితం మండలంలోని యాదగిరి పల్లి గ్రామంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. ఆలగడప గ్రామంలో యూనిట్ టూ శిబిరం ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేస్తున్నారు.

కళాశాలలో అమలు చేస్తున్న జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సామాజిక స్పృహ, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు అలవడుతున్నాయి. సమాజ సేవ చేయాలనుకునే యువతకు ఇదొక వేదికగా తోడ్పడుతున్నది. విద్యార్థులు కూడా ఎన్ఎస్ఎస్ ద్వారా సేవా అందించాలని ఆలోచనతో ఉన్నారు. ఎన్ఎస్ఎస్‌లో చేరి సేవా కార్యక్రమాలు చేయడమే కాకుండా ఆయా సందర్భాలలో వివిధ రాష్ట్రాలలో జరిగే నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపులకు, నేషనల్ అడ్వెంచర్ క్యాంపులకు, వెస్ట్ జోన్ పరెడ్స్‌కు హాజరై పాల్గొని తమ ప్రతిభను చాటుకుంటున్నారు. వారం రోజులపాటు గ్రామంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ శ్రమదానం చేయడంతో పాటు గ్రామీణ ప్రజల్లో సామాజిక చైతన్యం కల్పించడం జరుగుతుంది. ప్రత్యేక శిబిరంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్‌కు క్రమశిక్షణ అలవడటంతో పాటు కష్టపడే తత్వం, సమస్యలకు ఎదురొడ్డే మనోధైర్యం, నాయకత్వ లక్షణాలు ఏర్పడతాయి. గ్రామంలో ప్రతి ఒక్కరికి విద్య మీద అవగాహన కల్పించడంతోపాటు ఆరోగ్యంపైన కూడా అవగాహన కల్పించడం జరుగుతున్నది. మా కోసం కాదు మీ కోసం అనే నినాదంతో సమాజ సేవా కార్యమాల్లో ముందుకు వెళుతున్న ఎన్ఎస్ఎస్‌లో భాగస్వామ్యులు అయి ప్రశంసలు అందుకుంటున్నారు. ఎన్ఎస్ఎస్ పలు స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టి రెగ్యులర్ యాక్టివిటీస్‌తో పాటు ప్రత్యేక శిబిరాలు నిర్వహించి మూఢనమ్మకాలు, సాంఘిక దురాచారాలపైన, బాల్య వివాహ నిర్మూలన, జనాభా సమస్య, రోడ్డు భద్రత చట్టాల పట్ల ప్రజలకు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించడం, ప్రకృతి విపత్తులో సహాయ కార్యక్రమాలు చేపట్టడం ముఖ్య ఉద్దేశం "మానవసేవే మాధవసేవ" అన్న వివేకానంద స్వామి సూక్తులకు అనుగుణంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ సామాజిక సైనికులుగా గ్రామాలలో సేవ చేయడం జరుగుతున్నది.





సేవా భవాని పెంపొందిస్తున్నాం...

కోటయ్య (ప్రోగ్రామ్ ఆఫీసర్)



జాతీయ సేవా పథకంలో చేరి విద్యార్థి దశ నుంచి సేవా భావాన్ని పెంపొందించుకుంటున్నారు. సామాజిక అంశాలపై అవగాహన కల్పించడం. ఎన్ఎస్-ఎస్ లక్ష్యంగా సామాజిక బాధ్యతగా ఎన్ఎస్ఎస్ శిబిరాల్లో పాల్గొనే వాలంటీర్స్‌కు ధృవపత్రాలు ఇవ్వడం జరుగుతుంది. ఈ ధ్రువపత్రాల ద్వారా ఉన్నత విద్యాసంస్థల్లో అడ్మిషన్ పొందే అవకాశం ఉంటుంది.

సేవా కార్యక్రమాలు చేస్తున్నాం

డాక్టర్ పీ.మద్దిలేటి (ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్)



గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నాము .దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది సమాజాభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలని అని అన్నారు.ఎన్ఎస్ఎస్ శిబిరాల్లో పాల్గొనే ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు సేవ చేసే అవకాశం తో పాటుసామాజిక స్పృహ,నాయ కత్వ లక్షణాలు పెంపొందం తో పాటు మంచి గుర్తింపు లభిస్తుంది. మహాత్మ గాంధీ యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ సేవ చేయడంలో ముందున్నారని గర్వంగా చెప్తున్నాను.

విద్యార్థులు సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు

డాక్టర్ బిక్షమయ్య (ప్రిన్సిపాల్)



మా కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ యాదగిరిపల్లి గ్రామాన్ని దత్తత తీసుకొని వారం రోజులు ఈ గ్రామంలో సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ఈ సేవా కార్యక్రమాలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకుంటారని కోరుతున్నాం. ఆరవ రోజైన ఈ రోజు గ్రామంలో శ్రమదానం చేసిన వాలంటీర్స్ అధికారిక విద్య, సాధారణ ఉపాధిలో లేని 15నుండి29 వయస్సు ఉన్న యువత పై కూడా సర్వే చేశారు.

ప్రజలలో చైతన్యం తీసుకురావచ్చు..

పీ.రాము(బీఏ(2ఇయర్),కేఎన్ఎం కళాశాల)



ప్రజలలో చైతన్యం మార్పు తీసుకురావచ్చు ఎన్ఎస్ఎస్ శిబిరాల ద్వారా స్వచ్ఛభారత్ పరిశుభ్రత, హరితహారం వంటి కార్యక్రమాలు చేయబడుతున్నాం. చదువుతోపాటు సామాజిక సేవలో భాగస్వామ్యం కావడం చాలా సంతోషంగా ఉంది. దీని ద్వారా నాయకత్వ లక్షణాలతో పాటు స్నేహభావం సమాజం పై అవగాహన పెరిగింది.

నాయకత్వ లక్షణాలు అలవడుతున్నాయి

యూ.లావణ్య (బీఏ(2ఇయర్) కేఎన్ఎం కళాశాల)



ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా సేవ చేయడమే ఎన్ఎస్ఎస్ ముఖ్య ఉద్దేశం. ఇదే కాకుండా విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను బయటకి తీయడానికి వేదికగా నిలుస్తుంది. గ్రామస్తులను అక్షరాస్యతమైన మూఢనమ్మకాలపైన హరితహారం స్వచ్ఛభారత్ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్వహణ పర్యావరణ పరిరక్షణ సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన కల్పిస్తూ గ్రామంలో ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నాము. ఈ శిబిరం వలన మాకు కూడా క్రమశిక్షణతో పాటు నాయకత్వ లక్షణాలు అలవడుతున్నాయి.

9న ఉభయ కమ్యూనిస్టుల సంయుక్త సమావేశం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు



ఈనెల 9న హైదరాబాదులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఉభయ కమ్యూనిస్టు పార్టీల కార్యకర్తల ఉమ్మడి సమావేశాన్ని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలక ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. ప్రజా సమస్యలను విస్మరించి పాలిస్తున్న పాలకులపై ఉద్యమాలు నిర్వహించేందుకు ఈ సమావేశాలు ఎంతో ఉపయోగపడతాయని, ఈ సమావేశాలకు రాష్ట్రంలోని మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు విధిగా హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మిర్యాల భరత్, మండల సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు, మండల నాయకులు యాసరాణి శ్రీను, వేముల లింగస్వామి, సాగర్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీకి తరలిన సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ-మర్రిగూడ



బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ విధానాలకు నిరసనగా ఈనెల 5న ఢిల్లీలో నిర్వహించే మజ్దూర్ కిసాన్ సంఘర్షణ ర్యాలీకి ఆదివారం సీఐటీయూ మర్రిగూడ మండల నాయకులు భారీగా తరలివెళ్లారు. రైతులు పండించిన ప్రతి పంటకు మద్దతు ధర, నాలుగు లేబర్ కోడ్స్ విధానాల రద్దు, 2022 విద్యుత్ సంహరణ బిల్లు ఉపసంహరణ, ఉపాధి హామీలో ప్రతి కుటుంబానికి రెండు వందల పని దినాలు, ఉపాధి కూలికి కనీస వేతనం 600 రూపాయలు చెల్లింపు, తదితర అంశాలపై ర్యాలీ కొనసాగుతుందని నాయకులు పేర్కొన్నారు.

'పది' పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- నియోజకవర్గంలో 19 పరీక్షాకేంద్రాలు ఏర్పాటు
- పరీక్షలు రాయనున్న 1697 మంది విద్యార్థులు

నవతెలంగాణ-దేవరకొండ

నేటి నుండి 11వ తేదీ వరకు జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి మాత్యనాయక్ తెలిపారు. ఆదివారం నవతెలంగాణతో ఆయన మాట్లాడారు. దేవరకొండ నియోజకవర్గం లోని ఏడు మండలాలలో 19 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఆ పరీక్ష కేంద్రాలలో 1697 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. పట్టణంలోని బ్రిలియంట్ హైస్కూల్లో ప్రైవేట్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఆ పాఠశాలలో 126 మంది విద్యార్థులు ప్రైవేటుగా పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. పరీక్షలకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ప్రధానంగా వేసవికాలం కావడంతో తాగునీటి వసతిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు, దేవరకొండ పట్టణంలో 6 పరీక్ష కేంద్రాలలో 1300 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. నేరేడు గుమ్ము మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ పరీక్ష కేంద్రంలో 160 మంది ,చందంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 100 మంది, కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని 4 పరీక్ష కేంద్రాలలో 820 మంది విద్యార్థులు ,చింతపల్లి మండల కేంద్రంలోని 3 పరీక్ష కేంద్రాలలో 550 మంది విద్యార్థులు, గుండ్లపల్లి(డిండి) మండల కేంద్రం లో 2 పరీక్ష కేంద్రాలలో 410 మంది విద్యార్థులు, పీఏ పల్లి మండల కేంద్రంలోని 2 పరీక్ష కేంద్రాలలో 357 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్షల నిర్వహణకు 22 మంది చీఫ్ సూపరింటెంట్‌లను మరో 22 మంది డిపార్ట్మెంట్ అధికారులను 90 మంది ఇన్విజిలేటర్ల తోపాటు సిట్టింగ్ స్క్వార్డులను నియమించినట్లు తెలిపారు. పరీక్షల సమయంలో ఆయా మండల కేంద్రాలలో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సూచించినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సకాలంలో విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని ఆయన సూచించారు. వివిధ గ్రామాల నుండి పరీక్ష కేంద్రాలకు వచ్చే విద్యార్థులకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం కల్పించబడిందని, విద్యార్థుల వద్ద ఉన్న హాల్ టికెట్ చూపించి పరీక్ష కేంద్రానికి చేరుకోవచ్చు అని అన్నారు.

సుంకర భిక్షంగౌడ్ సస్పెండ్ అప్రజాస్వామికం

నవతెలంగాణ-మర్రిగూడ


మర్రిగూడ

నీతి, నిజాయితీ గల నాయకుడు బహుజనుల ముద్దుబిడ్డ పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సుంకర బిక్షంగౌడ్‌ను అవాస్తవ ఆరోపణలతో సస్పెండ్ చేయడం అప్రజాస్వామికమైన చర్య అని మర్రిగూడ మాజీ ఎంపీపీ అనంతరాజుగౌడ్ అన్నారు. ఆదివారం మర్రిగూడ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 20 సంవత్సరాలుగా పీఆర్టీయూ సంఘ బలోపేతానికి కృషి చేస్తూ, జిల్లా అధ్యక్ష స్థాయికి ఎదిగిన సుంకర బిక్షంను కొంతమంది ఓర్వలేని సంఘాలు నాయకులు ఆయనను సస్పెండ్ చేయించడం జరిగిందని, ఇది హేయమైన చర్య అన్నారు. పునర్ ఆలోచన చేసుకుని అకారణంగా విధుల నుంచి సస్పెండ్ చేసిన సుంకర బిక్షం గౌడ్‌ను వెంటనే విధులలో నియమించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రాష్ట్ర నాయకత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ గౌడ సంఘం అధ్యక్షులు పందుల రాములుగౌడ్, వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్ గౌడ్, మర్రిగూడ పిఎసిఎస్ చైర్మెన్ పందుల యాదయ్యగౌడ్, బీసీ సంఘం నాయకులు వీరమళ్ళ లోకేష్, నల్ల శేఖర్, పందుల యాదయ్య, తదితరులున్నారు.

మిర్యాలగూడ : పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సుంకరి బిక్షంగౌడ్‌ను సస్పెండ్ చేయడం అప్రజాస్వామికం అని మిర్యాలగూడ పీఆర్టీయూ నాయకులు ఆదివారం పేర్కొన్నారు. ఎలాంటి షోకాజ్ నోటీసు ఇవ్వకుండా, ఎలాంటి ఆధారాలు చూపకుండా సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ, నిర్ణయాన్నిపునరాలోచించాలని కోరుతూ బిక్షంగౌడ్ చేస్తున్న నిరసన దీక్షకు మద్దతుగా మిర్యాలగూడ నుండి పీఆర్టీయూ శ్రేణులు నల్లగొండకు తరలి వెళ్లారు. వెళ్లిన వారిలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ధీరావత్ సీతారాములు, గుడిపాటి కోటయ్య, రాష్ట్ర బాధ్యులు గుత్తికొండ సుదర్శన్ రెడ్డి, త్రిపురారం మండల అధ్యక్ష, కార్యదర్శులు ధీరావత్ కిషోర్ కుమార్, తలమల్ల పరమేష్, నిడమనూరు మండలం ప్రధాన కార్యదర్శి కొప్పోజు శ్రీనివాస్, వడ్డగాని జానయ్య, జిల్లా నాయకులు పోలెబోయిన జనార్ధన్, పులి శ్రీనివాస్, ధీరావత్ చీనా, ధీరావత్ వెంకన్న, ధీరావత్ శ్రీనివాస్, మైనం కృష్ణయ్య, కుంచారపు శ్రీధర్ కుమార్, తదితరులు ఉన్నారు.

'పదవుల కోసం కాదు.. ప్రజాసేవే లక్ష్యం'

నవతెలంగాణ-వేములపల్లి



పదవుల కోసం కాదు ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చానని, ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని మిర్యాలగూడ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా ఆదివారం మండలంలోని తిమ్మారెడ్డి గూడెం, అన్నపురెడ్డిగూడెం, శెట్టిపాలెం గ్రామాలలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని ఉమ్మడి వేములపల్లి మండలంలోని 25 గ్రామపంచాయతీలలో ఏడు రోజులపాటు 150 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించినట్లు తెలిపారు. గ్రామాలలోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడ బోయిన అర్జున్, పొదిల శ్రీనివాస్, రావు ఎల్లారెడ్డి, బుసిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ పల్లా వీరయ్య, వల్లంపట్ల ప్రవీణ్, రేగటి రవీందర్ రెడ్డి, పుట్టల శ్రీనివాస్, పల్లా వెంకటయ్య, పాదూరు కిరణ్ రెడ్డి, కోటేష్ యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, రేమడాల కరుణాకర్, బారి పాండు, చక్కని సత్యం, నగేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ జనగణన మండల్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

బీసీ జనగణ మండల్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా జనరల్ బాడీ సమావేశం ధీరవత్ మోహన్ నాయక్ అధ్యక్షతన మండలంలోని యాద్గర్ పల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ జనాభాలో సగభాగమున్నా బీసీ లకు అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతుందన్నారు. బీసీ జనగన మండల్ కమిషన్ సిఫారసులు కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం 9 సంవత్సరాలుగా మన దేశంలో అమలు చేస్తున్న కార్పొరేట్ మతోన్మాద అనుకూల విధానాలను రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తక్షణమే విరమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య , జిల్లా కార్యదర్శి సైదమ్మ , జిల్లా సహాయ కార్యదర్శి గోపి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాతంగి విశాలాంధ్ర, వస్కుల చంద్రకళ, పోతుగంటి కాశి, వల్లపుదాసు వెంకన్న, రామాంజి జ్యోతి, గుడుగుంట్ల మారయ్య, దీరవత్ లాలు నాయక్, ఈటమళ్ళ లింగమ్మ, గడ్డి వీరయ్య, వల్లమల్ల ఆశీర్వాదం, వస్కుల కిరణ్, బొల్లంపల్లి సైదమ్మ, వల్లపుదాసు యాదయ్య, వస్కుల ఆమని, కందుకూరి మహేష్, పోతుగంటి వేణు, ఎడ్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు.





ఒత్తిడిలకు గురికాకుండా పరీక్షలు రాయాలి

- డీఈఓ బిక్షపతి, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు పాపిరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

పదో తరగతి విద్యార్థులు భయపడకుండా, ఒత్తిడిలకు గురికాకుండా పరీక్షలు రాయాలని డీఈఓ బిక్షపతి, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు కందాల పాపిరెడ్డి విద్యార్థులకు సూచించారు. తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో ట్రస్మా కార్యవర్గ నాయకులు ఆదివారం పానగల్లు ఛాయా సోమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు వెళ్లే విధంగా తల్లిదండ్రులు, ఆయా పాఠశాలల యాజమాన్యాలు ఉపాధ్యాయులు చూడాలన్నారు. 10వ తరగతి వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పరీక్షలు సజావుగా జరిగేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు సహకరించాలన్నారు. ఈ గౌరవ ఉపాధ్యక్షులు యానాల ప్రభాకర్‌రెడ్డి, ట్రస్మా నల్లగొండ జిల్లా అధ్యక్షులు కోడి శ్రీనివాస్, ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ. రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఛాయా సోమేశ్వర స్వామి ఆలయ చైర్మెన్ గంట్ల అనంతరెడ్డి, పుచ్చకాయల వెంకట్‌రెడ్డి, ట్రస్మా ట్రెజరరీ మట్ట చెన్నయ్యగౌడ్, సంఘం నాయకులు అజీజ్, లక్ష్మీనారాయణ, జహంగీర్, శ్రీనివాస్, గిరిధర్‌గౌడ్, పాముల అశోక్, బిక్షం, రవి, నరసింహ, అశోక్ మూర్తి, తిరుమల్‌రెడ్డి, గిరిబాబు, యానాల రాధిక, కర్ణాకర్‌రెడ్డి, పులిజాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





భాగ్యనగర్ కాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోగల భాగ్యనగర్ కాలనీ సంక్షేమ సంఘం సమావేశాన్ని ఆదివారం కాలనీ అధ్యక్షులు బట్టు ఐలేష్ అధ్యక్షతన నిర్వహించారు. ప్రధాన కార్యదర్శి మేకల సూరిబాబు సమక్షంలో 23-25 సంవత్సరాలకుగాను నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా కొంతం యాదగిరిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గుత్త సతీష్‌రెడ్డి, కోశాధికారిగా గంజి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా మహమ్మద్ అలీ, ఉపాధ్యక్షులుగా గంజి యాదగిరి, కార్య నిర్వాహక కార్యదర్శిగా బొల్లోజు సాంబమూర్తి, కార్యదర్శిగా భీమ్వాక లింగస్వామి, సభ్యులుగా కొంపెల్లి మహేష్, చెరుపల్లి గోవర్ధన్, డాక్టర్ కోట దయాకర్, రూపనిద్దయ్య, బట్టు ఐలేష్. కుకోడాల గోవర్ధన్, మేకల సూరిబాబు, సలహాదారులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడారు.

సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 313వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం బీసీ అభివృద్ధి శాఖ కార్యాలయంలో బీసీ అభివృద్ధిశాఖ అధికారిని ఏ. పుష్పలత అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు కాశయ్యగౌడ్, చెరుకు మల్లికార్జున్‌గౌడ్, నాయకులు కే. శంకర్ గౌడ్, సత్యనారాయణగౌడ్, రాజాగౌడ్, గోవర్ధన్‌గౌడ్, బీసీ వెల్ఫేర్ సీనియర్ అసిస్టెంట్ సునీల్, డీ.వేణుగౌడ్, జూనియర్ అసిస్టెంట్ ప్రేమ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


చండూర్

నకిరేకల్ : బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న 313 వ వర్ధంతి పురస్కరించుకొని కల్లుగీత కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆ సంఘం కార్యాలయంలో ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కార్యదర్శులు గుడుగుంట్ల బుచ్చి రాములు, కొప్పుల అంజయ్య, మండల కమిటీ సభ్యులు భీమనపల్లి సైదులు, బాధిని రాములు, తుమ్మల వెంకటయ్య, జానయ్య, పుట్టా సత్తయ్య పాల్గొన్నారు.


నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో....

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..

సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సభను స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ తో పాటు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో..

కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి వేడుకలలో ఆ సంఘం అధ్యక్షులు కొండ జానయ్య గౌడ్, ప్రతినిధులు భూపతి వెంకటనారాయణ, కొండ యాదగిరి, చెవుగోని లక్ష్మీనారాయణ, సమ్మెట రమేష్, కొండ వెంకన్న, చనగాని యాదగిరి పాల్గొన్నారు.

బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో...

బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లేపల్లి స్వామి గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండ శంకర్, ఆరూరి వెంకటేశ్వర్లు, పలస శ్రీనివాస్, తిరుగుడు రవి, పగిళ్ల వెంకన్న, నాతి మహేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి వేడుకల్లో టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి దైద రవీందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గాజుల సుకన్య, నాయకులు కర్నాటి సైదులు, నామిరెడ్డి కృష్ణారెడ్డి, ఎండి యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

చండూర్ : శ్రమజీవుల రాజ్యం సాధించడమే సర్దార్ సర్వాయి పాపన్నకు నిజమైన నివాళి అని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ్య గౌడ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని నేర్మట గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలోతెలంగాణ కల్లుగీత కార్మిక సంఘంనేర్మట గ్రామశాఖ అధ్యక్షులు బురకల అంజయ్యగౌడ్, ఉపాధ్యక్షులు బండమీది వెంకటయ్య, బుర్కల నగేష్, కట్ట వెంకన్న, ఈరగట్ల యాదయ్య, కొత్తపల్లి వెంకన్న, సరస్వతి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

చండూర్ మున్సిపల్ కేంద్రంలో...

చండూర్ మున్సిపల్ కేంద్రంలో సర్దార్ పాపన్నగౌడ్ 313 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీములపల్లి శేఖర్‌గౌడ్, వడ్డేపల్లి గోపాల్‌గౌడ్, పందుల వెంకన్న, మోగుదాల చిన్న, దశరథ, సరికొండ వెంకన్న మోగుదాల వెంకన్న, బెల్లంకొండ శేఖర్ బోడ లవ కుమార్,పందుల సత్యం, కాందార్ రవి బోడ శ్రీను,మోదల శేఖర్, పాలకూరి శీను, సరికొండ రమేష్ పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
3
సోమవారం 03 ఏప్రిల్ 2023



వినూత్న రీతిలో అభిమానం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని లింగాల గ్రామానికి చెందిన కేసిరెడ్డీ కోటిరెడ్డి మంత్రి జగదీశ్‌రెడ్డిపై వినూత్న రీతిలో అభిమానం చాటుకున్నారు.సముద్ర మధ్యలో జై బీఆర్‌ఎస్, కాబోయే హ్యాట్రిక్ ధీరుడు జగదీశ్‌రెడ్డి అని, జగదీశ్‌రెడ్డి ఫొటోలు గల ఫ్లెక్సీని సముద్ర మధ్యలో చూపిస్తూ తనదైన శైలిలో అభిమానం చాటు కున్నారు. కాగా బీఆర్‌ఎస్, జగదీశ్‌రెడ్డి అభిమానులు అందుకు సంబంధించిన వీడియోను స్టేటస్ పెట్టుకొని మురిసిపోతున్నారు.



ఈదురుగాలులతో రైతులకు తీవ్ర నష్టం

నవతెలంగాణ-మద్దిరాల

మండలంలోని కుక్కడం ఆవాసం లాక్యాతండా, కుక్కడం గుమ్మడవెల్లి,రెడ్డిగూడెం గ్రామాల్లో ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా వచ్చిన భారీ ఈదురుగాలులకు రైతులకు తీవ్రనష్టం వాటిల్లింది.మామిడికాయలు, వరి, మొక్కజొన్న పంటలు నేలమట్టమయ్యాయి.గ్రామాల్లో కరెంటు స్తంభాలు నేలకొరిగాయి. రేకులతో కూడిన ఇంటి పై కప్పులు లేచిపోయాయి.ప్రభుత్వం రైతులకు పంట నష్టపరిహారం అందించి తమను కాపాడాలని రైతులు కోరుతున్నారు.





పిల్లలలో దాగున్న ప్రతిభను వెలికితీసేందుకే చెస్‌పోటీలు

నవతెలంగాణ-సూర్యాపేట

చెస్ పోటీలు పిల్లలలో దాగివున్న ప్రతిభను వెలికితీస్తాయని, వారిలో మేధాశక్తిని పెంపొందిస్తాయని చెస్ అసోసియేషన్ అధ్యక్షుడుజిల్లా గండూరి కృపాకర్ అన్నారు.జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో అండర్ 7,13,17 ఏండ్లలోపు వయస్సు గల బాల బాలికలకు వేర్వేరుగా నిర్వహించిన జిల్లాస్థాయి చెస్‌పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు.వివిధ కేటగిరీలలో గెలుపొందిన 12 మంది విజేతలు ఏప్రిల్ 8వ తేదీన రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారని తెలిపారు.ఈ సందర్భంగా విజేతలకు నగదు బహుమతి, మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలబాలికలకు, వారి తల్లిదండ్రులకు ఆయన అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బజ్జూరి శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, తెరటపల్లి సతీష్, జిల్లా చెస్ అసోసియేషన్ సెక్రెటరీ సతీష్, సాయికుమార్, వెంకటమురళి, జానయ్య, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

అల్లా బోధనలు సమాజానికి ఆదర్శం

- సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోనే మైనార్టీల సంక్షేమం
- రాష్ట్రవిద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

సమాజానికి ఉపయోగడే అల్లా బోధనలను ప్రతీ ఒక్కరూ పాటించాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు.ఆదివారం స్థానిక 48 వ వార్డ్ లోని కూరగాయల మార్కెట్ లో నూతనంగా నిర్మించిన లతీఫీయ మజీద్‌ను ప్రారంభించిన మంత్రి ఇఫ్తార్ విందుకు హాజరయ్యారు.అంతకుముందు మంత్రి మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకలు అని అన్నారు.సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోనే మైనార్టీ సంక్షేమం అమలు అవుతుందని పేర్కొన్నారు.గతంలో ఉన్న ప్రభుత్వాలు మైనార్టీలను ఓటు బ్యాంక్‌లా మాత్రమే చూశారని, వాళ్ళ సంక్షేమాన్ని ఏనాడూ పట్టించుకోలేదన్నారు.అల్లా బోధనలు సమాజానికి ఆదర్శమన్నారు. సమాజం బాగుండాలని, ప్రకృతి కరుణించాలని ముస్లీం సోదరులు చేస్తున్న కఠోర ఉపవాస దీక్షలు విజయవంతం కావాలని కోరారు.నూతన మజీద్ ప్రారంభం సందర్భంగా ముస్లింసోదరులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్,మతపెద్ద అక్తర్‌మౌలానా, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మీరావలీ, తాహేర్‌పాషా, సల్మా, గయాజ్, ఖలీల్, అబ్దుల్‌బారీ, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.





ఘనంగా జ్యోతికర్నాకర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిలాకేంద్రంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు జ్యోతి కర్నాకర్ జన్మదిన వేడుకలను డాక్టర్ రామ్మూర్తి యాదవ్ ఆధ్వర్యంలో వారి ఇంటి ముందు ఆదివారం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం ప్రత్యేకంగా తయారు చేసిన కేకును కట్ చేసి,తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రామ్మూర్తియాదవ్ మాట్లాడుతూ జ్యోతి కర్నాకర్ మరిన్ని జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవాలన్నారు.అనంతరం దురాజ్‌పల్లిలోని ఆలేటి అనాథ,వృద్ధులు,వికలాంగుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు గుడిపూడి వెంకటేశ్వరరావు, బండారురాజా, రంగినేని లక్ష్మణరావు, నిమ్మల వెంకన్న, తండు శ్రీనివాస్‌గౌడ్, చల్లా లక్ష్మీకాంత్, ఆంగోత్ బావ్‌సింగ్, గోపారపు రాజు,నాయకులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు బయల్దేరిన బట్రాజ్‌లు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

బట్రాజుల ఐక్యత వర్ధిల్లాలని సూర్యాపేట బట్రాజుల సంఘం గౌరవ అధ్యక్షులు విలాస కవి రామరాజు బట్రాజుల రాష్ట్ర సంఘం కార్యదర్శి బాహటం శ్రీనివాసరాజు అన్నారు.ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సర్కిల్ వద్ద బాణిసంచాలు టపాసులు కాల్చి హైదరాబాదులోని ఇంజాపూర్ తెలంగాణ రాష్ట్ర బట్ట రాజు సంఘం ఎన్నికలు విజయవంతం చేసేందుకు చలో హైదరాబాద్ బయలుదేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం భట్రాజు కులస్తులను అన్ని విధాల ఆదుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొల్లెపల్లి రఘురామరాజు, ప్రధాన కార్యదర్శి దేనుమకొండ శేషం రాజు, ఆ సంఘం నాయకులు దేనుమకొండ పట్టం రాజు, బొల్లెపల్లి భాస్కర్ రాజు,సరికొండ రామలింగరాజు, సరికొండ నాగరాజు, కూరపాటి వేణుగోపాల కృష్ణంరాజు, దేనమకొండ రామరాజు, తంగేళ్ల వెంకట పిచ్చప్ప్ రాజు, తంగేళ్ల సత్యనారాయణ రాజు, ధూపాటి అంజన్ రాజు, బొల్లెపల్లిరామచంద్ర రాజు, పాల్గొన్నారు.

కొడుకుని చూపించాలి

- అత్త మామ ఇంటి ముందు నిరసన దీక్ష చేసిన అల్లుడు

నవతెలంగాణ-కోదాడరూరల్

తన కొడుకుని చూపించాలని అత్త మామ ఇంటి ముందు అల్లుడు నిరసన దీక్ష చేపట్టిన వినూత్న సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్‌కు చెందిన దాసరి వెంకట ప్రవీణ్‌కు కోదాడకు చెందిన ఎస్వీ విద్యాలయాల చైర్మెన్ సైదేశ్వరరావు కుమార్తె పృధ్వి రమణతో 2018 వివాహం జరిగింది. వారికి కౌటిల్య ఒక కుమారుడు ఉన్నాడు. భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు రావడంతో దూరంగా ఉన్నామని, తన భార్య బాబును తీసుకుని పుట్టింటికి వచ్చింది. ప్రస్తుతం ఆమె బాబుని పుట్టింటిలో వదిలివేసి కెనడాలో ఉంది అన్నాడు. దీంతో ఆదివారం మాత్రమే కొడుకును చూడడానికి కోర్టు వారి అనుమతితో వచ్చానని తెలిపాడు. కానీ తన అత్తమామలు తలుపులు తీయకపోవడంతో ఇంటిముందే తన కొడుకుని చూడాలని లేకపోతే ఇక్కడ నుండి వెళ్ళనని ఆవేదన వ్యక్తం చేస్తూ భీష్మించుకొని తన తల్లిదండ్రులతో కలిసి పిల్లవాని ఆట వస్తువులతో నిరసన దీక్ష చేస్తూ కూర్చున్నాడు. నా కొడుకుని నాకు చూపించాలని ఫ్లెక్సీలను పంఫ్లెట్‌లతో వినూత్న రీతిలో నిరసన తెలియజేస్తున్నాడు.



అనుమతి లేకుండా నిర్మాణం చేస్తే చర్యలు తప్పవు

- పలువురికి జరీమానాలు విధించిన కోర్టు
- ఇండ్ల నిర్మాణానికి అనుమతి తీసుకోవాలి
- కమిషనర్ పి.రామనుజులరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



పట్టణంలో మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేకుండా భవన నిర్మాణలు చేసిన వారికీ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ సెకండ్ క్లాస్ జిల్లా వారు జరిమానా విధించనట్లు మున్సిపల్ కమిషనర్ పి.రామానుజులరెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీలో నిబంధనలకు విరుద్ధంగా అదనంగా నిర్మాణాలు అనుమతి లేకుండా భవనాలు నిర్మించిన 26 మందిపై కోర్టులో కేసువేశామన్నారు.ఈనేపథ్యంలో ముగ్గురు గృహ యజమానులపై జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ సెకండ్ క్లాస్ ,సూర్యాపేట వారు జరిమానా విధించిందన్నారు.వారిలో వినోదా టాకీస్ రోడ్ గల దామిడి అశోక్‌రెడ్డి కి రూ.48683,చర్చి కంపౌండ్‌లో నివాసం ఉన్న ప్రగాఢపు ఉషారాణికి రూ.20943,కుడకుడ రోడ్డులో ఉన్న కొండ సౌభాగ్యవతి రూ.46703 జరిమానా విధించగా వారు జరిమానా డీడీలను కోర్టు సమర్పించగా ఆ డీడీలు మున్సిపాలిటి తీసుకోవడం జరిగిందన్నారు. పట్టణ ప్రజలు నిబంధనలకు అనుగుణంగా ఇంటి నిర్మాణానికి అనుమతి తీసుకొని, అనుమతి మేరకే గృహాలు నిర్మాణాలు చేయాలని కోరారు.అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి బార్ అసోసియేషన్ కృషి చేయాలి



నవతెలంగాణ-సూర్యాపేట

న్యాయవాదుల సమస్యలను పరిష్కరిస్తూ బార్ అసోసియేషన్ అందరికీ అందుబాటులో ఉండాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు రాజా అన్నారు.సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రెండవసారి గొండ్రియల అశోక్, ప్రధాన కార్యదర్శిగా పోలేబోయిన నర్సయ్యలు ఎన్నికైన సందర్భంగా ఆర్యవైశ్య సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సంఘం కార్యాలయంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సూర్యాపేట బార్ అసోసియేషన్‌కు మరిన్ని సేవలందించాలని కోరారు.ఎన్నికైన కమిటీకి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు మొరిశెట్టి శ్రీనివాస్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు మీలావంశీ, ఉపాధ్యక్షులు దేవరశెట్టి సత్యనారాయణ, గోపారపురాజు, భువనగిరి విజయ్‌కుమార్, గుండా వెంకన్న, బొల్లంసురేష్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి 'పది' పరీక్షలు

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

నేటి నుండి జరిగే పదో తరగతి పరీక్షలకు అధికారులు పరీక్షా కేంద్రాల్లో ఏర్పాటు సిద్ధం చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ పి.ధారాసింగ్ మాట్లాడుతూ పరీక్ష రాసే విద్యార్థుల సెల్‌ఫోన్స్, ఎలక్ట్రానిక్ డివైసెస్ పరీక్షహాల్‌లో అనుమతించబడదని విద్యార్థులు ఉదయం 8.30లకే పరీక్ష సెంటర్ల కు చేరుకోవాలని తెలిపారు.హాల్ టికెట్ కచ్చితంగా తీసుకోరావాలని పరీక్ష సెంటర్ల వద్ద హెల్త్ స్టాఫ్‌లను నియమించడం జరిగిందన్నారు. విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.మండలంలో 4 పరీక్షసెంటర్లలను ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్లు డి.శివయ్య, పి.వెంకన్న ఎండి. బాసిత్, డీఓలు వి.శ్రీదేవి, జే.జాన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యుల జిల్లా మహాసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నాగారం

ఈనెల తొమ్మిదో తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే గ్రామీణ వైద్యుల 11వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి రాజేందర్ అన్నారు. ఆదివారం నాగారం మండల కేంద్రంలో గ్రామీణ వైద్యుల జిల్లా మహాసభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి రాజేందర్ మాట్లాడుతూ గత 60 సంవత్సరాల నుండి గ్రామీణ ,పట్టణ ప్రాంతాల్లో ఆర్ఎంపి వైద్యులుగా ప్రజలకు వైద్య చికిత్స అందజేస్తూ ప్రభుత్వం నుండి ఎలాంటి గుర్తింపు లేకుండా ఉంటున్న క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం 428 జీవో విడుదల చేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఆర్ఎంపీ డాక్టర్లకు పారామెడికల్ శిక్షణ ఇస్తున్నట్లు ప్రకటించడం అభినందనీయమన్నారు. ఈనెల 9వ తేదీన సూర్యాపేట పట్టణంలో జరిగే జిల్లా మహాసభలకు గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్లు అందరూ హాజరై మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ మండల అధ్యక్షుడు తీగుళ్ల ప్రశాంత్, తంగేళ్ల వెంకన్న, జిల్లా నాయకులు రహమతుల్లా, చంద్రయ్య డాంగే, వెంకటేశ్వర్లు లక్ష్మణ్‌గౌడ్, వెంకన్న, నాగుల్ మీరా, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



యువ నాయకుడికి మంత్రి అశ్రు నివాళి

నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని గుంపుల గ్రామంలో బీఆర్‌ఎస్ యువ నాయకులు సందీప్ మృతి చెందడంతో ఆదివారం పార్థీవదేహానికి తెలంగాణ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి పూలమాలలేసి నివాళులర్పించారు.కుటుంబసభ్యులను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలఅధ్యక్షుడు జూలకంటి జీవన్‌రెడ్డి, గుర్రం సత్యనారాయణరెడ్డి, మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.



కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

లక్షల కోట్ల రూపాయలను కార్పోరేట్ బహుళ జాతి సంస్థలకు రాయితీలిస్తూ పేద ప్రజలపై పన్నుల భారాలను మోపుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ పెంచిన మందులు ఔషధాలు టోల్గేట్ ధరలను వెంటనే తగ్గించాలని ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో మండలంలోని తుమ్మల పెన్‌పహాడ్‌లో గ్రామం లో భగత్ సింగ్ విగ్రహం వద్ద రాస్తారోకో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు నల్లగొండ నాగయ్య,పీవైఎల్ మండల కార్యదర్శి కళ్ళంచర్ల శ్రీను, కంచర్ల ఎల్లయ్య, నల్లగొండఉదయ్, కలంచర్ల గణేష్, బల్కానవీన్, ప్రవీణ్, కార్తీక్, కృష్ణ, అల్లి రమేష్, చింతపల్లిగణేష్ ,తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-కోదాడరూరల్

గత ఏడాది క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గౌస్, నసీమా దంపతుల పిల్లలు అయేషా, ఆఫ్రిన్‌లకు రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా పట్టణానికి చెందిన బీఆర్‌ఎస్ కేవి జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నయీమ్ పిల్లలకు రంజాన్ పండుగ ఖర్చుల కోసం 20వేల రూపాయల ఆర్థిక సాయాన్ని ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా నయీమ్ మాట్లాడారు. పట్టణానికి చెందిన గౌస్, నసీమ దంపతులు ఏడాది క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా నాటి నుండి తాత సంరక్షణలో పెరుగుతున్న పిల్లలకు దాతల సహకారంతో సహాయం అందించడంతోపాటు వారికి అన్ని విధాలుగా అండగా ఉండి బాసటగా నిలుస్తున్నట్లు తెలిపారు. పిల్లల సంరక్షణకై తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ కార్యదర్శి షేక్ బాసూమియా, యూసఫ్, షేక్ ఫయాజ్, అబ్బు, అలీమ్, షరీఫ్, హబిబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రామిక రాజ్యం స్థాపించడమే పాపన్నకు నిజమైన నివాళి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

నేడు అధికారం సంపన్నుల చేతుల్లోకి వెళ్లిపోయిందని, దానిని కష్టించి పని చేసే శ్రమజీవులు లాక్కొని శ్రామిక రాజ్యం స్థాపించడమే బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్నకు నిజమైన నివాళి అని రాష్ట్ర కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు అన్నారు. సర్వాయి పాపన్న 313వ వర్ధంతిని మండల కేంద్రంలో ఆ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సామాన్య కల్లుగీత కార్మిక కుటుంబంలో పుట్టిన పాపన్న తన మిత్రులతో కలిసి సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి రాజ్య స్థాపన చేసి గోల్కొండ కోటని జయించి మంచి పరిపాలకునిగా చరిత్రలో నిలిచాడని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు పొడిసెట్టి సైదులు, బోడ సైదులు, బోడ పరశురాములు, చామకూరి మల్లయ్య రాంబాబు, దేవేందర్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి

మోతె : మండలపరిధిలోని రాఘవపూర్ ఎక్స్‌రోడ్‌లో ఉన్న శ్రీనివాస ఫంక్షన్‌హాల్‌లో గౌడ జనహక్కులపోరాట సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు మామిడి సీతారాములు అధ్యక్షతన సర్దార్ సర్వాయి పాపన్న 324 వర్ధంతిని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు చిత్తలూరునారాయణ, నియోజకవర్గ కార్యదర్శి కారింగుల శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మయ్యగౌడ్, కేశగాని వెంకన్నగౌడ్, చింతలపాటి రవి, తండు మల్సూరు, రాపర్తి పుల్లయ్య,నకిరేకంటి మల్లయ్య,ఐతమైన జగ్గయ్య, బొడ్డు శ్రీను, పాలకూరి సైదులు, బత్తిని రాములు, కారింగుల కిరణ్ పాల్గొన్నారు.



ఘనంగా మట్టల ఆదివారం పండగ

నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని ఖాశీంపేట గ్రామంలోని బేతెస్థ చర్చి నందు సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ డా దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా మట్టల ఆదివారం పండుగను నిర్వహించి 1000 మంది క్రైస్తవ భక్తులతో ఊరేగింపు నిర్వహించారు.అనంతరం ఆయన పండుగ నుద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సాగర్, తీతు, నాగరాజు, సుధాకర్, ప్రసాద్, ఉపేందర్, బాబు, యేసుపాదం,రాజు, వెంకన్న పాల్గొన్నారు





తపాలాశాఖలో భారీగా పెరిగిన వడ్డీరేట్లు

నవతెలంగాణ-నాగారం

భారత తపాల శాఖలో ఉన్న అన్ని పోస్టల్ పథకాలకు వడ్డీ రేట్లు భారీగా పెరిగాయని సూర్యాపేట జిల్లా సూపరిడెంట్ వడ్లమూడి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భారత ప్రభుత్వం ప్రతి మూడు నెలల కోసారి పోస్ట్ ఆఫీస్ వడ్డీ రేట్లు సవరిస్తూ ఉంటుందని, ఇందులో భాగంగా కొత్త ఆర్థిక సంవత్సరం 2023 ఏప్రిల్ నుంచి 2024 మార్చి సంవత్సరంనికి గాను పోస్ట్ ఆఫీస్ వడ్డీ రేట్లు బాగా పెంచిందని, వాటికి సంబంధించిన వివిధ స్కీములయిన సేవింగ్ అకౌంట్‌కి 4 శాతం, రికరింగ్ డిపాసిట్ అకౌంట్ 6.2 శాతం, టైం డిపాసిట్ అకౌంట్ 1 సంవత్సరనికి 6.8 శాతం, మంత్లీ ఇన్కమ్ స్కీమ్‌కు 7.4 శాతం, నేషనల్ సేవింగ్ సర్టిఫికెట్ కు 7.7 శాతం, కిసాన్ వికాస్ 7.5 శాతం, సీనియర్ సిటిజన్ అకౌంట్ కు 8.2 శాతం, సుకన్య సమృద్ధి అకౌంట్ కు 8.0 శాతం, పీపీఎఫ్ అకౌంట్ కు 7.1 శాతం వడ్డీ లభిస్తుందన్నారు. ఈ అవకాశం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీఎస్ఐ చర్చ్ సంఘం ఆధ్వర్యంలో మట్టల పండగ

నవతెలంగాణ-నాగారం

మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో సీఎస్ఐ చర్చ్ సంఘం, సంఘ కాపరి వినీల్ జాయ్ ఆధ్వర్యంలో ఆదివారం మట్టల పండుగను ఘనంగా నిర్వహించారు. సంఘ కాపరి వినీల్ జాయ్ చర్చిలో ప్రత్యేక ప్రార్ధన నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు ఉయ్యాల కర్ణాకర్, గాదరి శీను, రెడ్డిమల్ల నరసయ్య ఉయ్యాల సుదర్శన్, ఎట్ల ఆనందం, జక్కుల సైదులు, మెట్టుశ్రీను పాల్గొన్నారు.



పరామర్శ

నవతెలంగాణ-అర్వపల్లి

మండలకేంద్రానికి చెందిన ఎంపీటీసీ కనుకు పద్మ భర్త కనుక శ్రీనివాస్ భర్తఅయిన కనుక ఎల్లమ్మ కొద్ది రోజులకింద అనారోగ్యంతో మృతి చెందారు.ఈ సందర్భంగా తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఆదివారం వారి కుటుంబసభ్యులు పరామర్శించారు.చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్య, జెడ్పీటీసీ దావుల ప్రసాద్‌యాదవ్,బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు గుండగాని సోమేష్‌గౌడ్, సర్పంచ్ బైరబోయిన సునీత రామలింగయ్య, నాయకులు వెంకటేశ్వర్లుబొడ్డు రామలింగయ్య, పులిచెర్ల ప్రభాకర్, కె.నరేష్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

7న బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-నూతనకల్

ఈనెల 7వతేదీన మండల కేంద్రంలో జరిగే బీఆర్‌ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండలఅధ్యక్షుడు మున్న మల్లయ్యయాదవ్ పిలుపునిచ్చారు.ఆదివారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రతి గడపగడపకు చేర్చాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపైనా ఉందన్నారు.ఈ సమ్మేళనానికి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు.సమ్మేళనానికి మండలపరిధిలోని అన్ని గ్రామాల్లోని ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ కనకటి వెంకన్న, ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్‌గౌడ్, చూడి లింగారెడ్డి, కొంపెల్లి రాంరెడ్డి, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

ఆలేరులో మూడు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండలకేంద్రంలో ఈనెల మూడవ తేదీ నుండి 13వ తేదీ వరకు పదోతరగతి పరీక్షలు ఉన్నందున మండలంలో మూడు పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేశామని ఎంఈఓ జాగంటి కృష్ణ అన్నారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200 మంది విద్యార్థులు, టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ ఆర్‌పీఆర్‌పీలో 195 మంది విద్యార్థులు,జయ జె హైస్కూల్‌లో 165 మంది విద్యార్థులు, మొత్తం 560 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాబోతున్నారని తెలిపారు.ఎస్సెస్సీ పరీక్షాకేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.

నర్సింహులుకు సన్మానం

నవతెలంగాణ-ఆలేరురూరల్



కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన గొరిగే నర్సింహులును టీపీసీసీ ప్రధానకార్యదర్శి బీర్ల ఐలయ్య ఆదివారం వారి నివాసంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి,కేవైసీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లెలశ్రీకాంత్, కురుమసంఘం, నాయకులు కర్రెఅజయ్,కంచర్ల బలరాం, దడిగెల అనిల్, జట్టశివశంకర్, భాస్కర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి చూపిస్తాం రండి



- ప్రతిపక్షాలకు సవాల్ విసిరిన డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి చూపిస్తాం రండి , అభివృద్ధి చేయకపోతే ముక్కు నేలకు రాస్తా అంటూ ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు.మండలకేంద్రంలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.బురదజల్లే ప్రయత్నం మానుకోవాలన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ చేసిన నిధుల మంజూరుతో పట్టణ అభివృద్ధికి నడుం బిగించామన్నారు. అభివృద్ధి చేస్తాం అంటుంటే దొంగ దీక్షలు ఎందుకని ప్రశ్నించారు. ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆలేరు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి చెపిస్తాం రండి నేను చెప్పింది అబద్ధం అయితే ముక్కు నేలకు రాస్తాను అని ప్రతిపక్షాలకు గట్టి సవాల్ విసిరారు. దమ్ముంటే సవాళ్లు స్వీకరించాలని ధ్వజమెత్తారు.50 కోట్ల రూపాయలతో ఆలేరు పట్టణ అభివృద్ధి, ప్రతి వార్డులో సీసీరోడ్లు,కొలనుపాకలో కమ్యూనిటీహాల్, సీసీరోడ్లు, సాయిగూడెం రోడ్డులో అండర్ పాస్ దగ్గర బటర్ఫ్లై లైట్లు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సంక్షేమ కార్యక్రమాల అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఊహకు అందని అభివృద్ధి జరిగితే ప్రతిపక్షాలు కోతి కొబ్బరిచిప్ప దొరికినట్టుగా ఒకట్రెండు సమస్యలను చూపించి విర్రవీగడం సరికాదని హెచ్చరించారు.మరోసారి ఆలేరులో గులాబీ జెండా ఎగరవేసి ప్రజలపై మాకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామన్నారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశంగౌడ్, మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్‌యాదవ్, నార్మల్, మదర్ డెయిరీ డైరెక్టర్ దొంతిరి సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి వేడుకలు

- కలెక్టర్ పమేలాసత్పతి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 313వ వర్ధంతి వేడుకలు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా జరిగాయి. కలెక్టర్ పమేలా సత్పతి జ్యోతి ప్రజ్వలన గావించి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతులు సంక్షేమ అధికారి యాదయ్య, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్‌కుమార్, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జయపాల్‌రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్యాంసుందర్, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ కృష్ణ, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎం.నాగేశ్వరావుచారి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ గిరిధర్, వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు బొలగాని జయరాములుగౌడ్, ఏశాల అశోక్, కొత్త నర్సింహస్వామి, లక్ష్మీనారాయణగౌడ్, అక్కినేపల్లి వెంకటరత్నం, మాటూరి అశోక్, మైసయ్య బలరాజ్, ఉపాధ్యక్షులు రంగ కొండల్, కొండ అశోక్ లు పాల్గొన్నారు.

108 సర్వీసులో జాతీయ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-భువనగిరి రూరల్

భువనగిరి జిల్లాకేంద్రంలో ఆదివారం 108లో ఈఎంటీ దినోత్సవ వేడుకలు ఈఎంటీ దినోత్సవం సందర్భంగా భువనగిరి 108 ఆఫీస్ కార్యాలయంలో ఈఎంటి దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.అంబులెన్స్‌లో ప్రాణాలను కాపాడడంలో ముఖ్యపాత్ర ఈఎంటీలదే 108 సిబ్బంది దినోత్సవ సందర్భంగా సెలబ్రేషన్స్ జరుపుకొని ఆనందం వ్యక్తం చేశారు.ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవులు ఆపదలో ఆదుకునే 108 సిబ్బంది అంబులెన్స్‌లో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ కీలకపాత్ర వహిస్తారు.ఎప్పుడు ఫోన్ వచ్చిన క్షణాలలో సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించడంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ 108 అంబులెన్స్ లో ఉంటాడు సంఘటన స్థలము నుండి హాస్పిటల్ కు తరలించడంలో పేషెంట్ కు ముందస్తుగా ప్రథమ చికిత్స అందించడం వలన ఎన్నో ప్రాణాలను కాపాడగలుగుతున్నారు. 108 సేవలు ప్రజలకు ఎంతగానో సేవలందిస్తున్న సిబ్బందికి ప్రశంసించడం గర్వకారణంగా ఉన్నది గర్భిణీ స్త్రీలను తరలించేటప్పుడు కొన్నిసార్లు అంబులెన్స్ లోనే కాన్పులు కావడం వల్ల సమయంలో సమయస్ఫూర్తిగా ఉపయోగించి కాన్పులు చేయడం ముఖ్యపాత్ర వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఎంటి విశ్వం ఈఎంటి విష్ణు మోహన్ రెడ్డి, ఇఎంటి మహేష్, పైలెట్ మహేష్, పైలెట్ రాజేందర్ , పైలట్ నరేష్, వర్మ పైలెట్ రాజు పాల్గొన్నారు.



కొనసాగుతున్న భూ నిర్వాసితుల ఆందోళన

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం లప్పనాయక్‌తండా బస్వాపూర్ రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న గ్రామస్తులు చేపట్టిన ఆందోళన ఆదివారంతో 18వ రోజుకు చేరుకుంది.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని గ్రామస్తులు రిజర్వాయర్ కట్టపై ఆందోళన చేస్తున్నారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీతో పాటు, ఇండ్ల నష్టపరిహారం, భూమి నష్టపరిహారంతో పాటు దాతరపల్లి గ్రామపంచాయతీపరిధిలోని 294 సర్వే నెంబర్‌లో లేఅవుట్ చేసి ఇండ్ల స్థలాలు కేటాయించాలని, తమకు న్యాయం జరిగే వరకు ఆందోళన కొనసాగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జి శంకర్‌నాయక్, ఉపసర్పంచ్ మంక్యానాయక్, మోహన్, దశీరాంనాయక్, గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు ఏకగ్రీవ తీర్మానం



- ఉత్సవాల జయంతి కమిటీ ఎన్నిక
- స్వచ్ఛందంగా అంబేద్కరిస్టుల సమావేశం

నవతెలంగాణ-రామన్నపేట

భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్‌అంబేద్కర్ జయంతి ఉత్సవాల జయప్రదం చేయడానికి మండల కేంద్రంలో సన్నాహక సమావేశం స్థానిక ఎస్ఎల్ఎన్ఎస్ మినీ ఫంక్షన్‌హాల్‌లో సుక్క శ్రవణ్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. అంబేద్కర్ వాదులు అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలేసి జోహార్లు అర్పించారు.అనంతరం పలువురు మాట్లాడుతూ ఈ నెల 14న మండల కేంద్రంలో నిర్వహించే భారీ ర్యాలీకి, సభకు అంబేద్కర్ వాదులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించుటకు ఏకగ్రీవ తీర్మానం చేశారు.స్వచ్ఛందంగా తరలివచ్చిన అంబేద్కర్ వాదులు జయంతి ఉత్సవాల కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్ గా నాగటి ఉపేందర్, కో కన్వీనర్ గా సుక్క శ్రవణ్ కుమార్, గౌరవ సలహాదారులుగా మట్టిపల్లి లింగస్వామి, నోముల అశోక్, కక్కిరేణి విజయ్, యాదాసు యాదయ్య, కందులహనుమంతు, ఎటెల్లి శ్రీనివాస్, మేడి సంతోష్, కార్యవర్గ సభ్యులుగా నోముల విష్ణు, బొడ్డుపల్లి వెంకటేశం, కళ్ళెం వినయ్, నకిరెకంటి నర్సింహ్మ, నకిరేకంటి రవి, వేముల సైదులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్ణయం హర్షనీయం



- బీసీ సంక్షేమ సంఘం నేత జూకంటి ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-రాజపేట

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి, వర్ధంతిలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహిస్తామని ఆదివారం జీవో విడుదల చేయడం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. నాటి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కడవెండి గ్రామంలో జన్మించిన దొడ్డి కొమరయ్య నిజాం నిరంకుశ పాలనపై తిరుగుబాటు జెండా ఎగరవేసి నైజాములను నాజీలను తరిమికొట్టడంలో దొడ్డి కొమురయ్య ప్రదర్శించిన తెగువ అమోఘమైందన్నారు.సమైక్య పాలకులు దొడ్డి కొమురయ్య త్యాగాన్ని విస్మరిస్తే తెలంగాణ ప్రభుత్వం అమరజీవి త్యాగాన్ని గుర్తించడం పట్ల స్వాగతిస్తున్నామని ఆయన అన్నారు. నేడు నిర్వహించనున్న 96వ జయంతి వేడుకలకు పార్టీలకతీతంగా , కులాల కతీతంగా హాజరై జయంతి సభలను విజయవంతం చేయాలనిపిలుపునిచ్చారు.



5న హనుమాపురంలో ఆత్మీయసమ్మేళనం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలోని హనుమాపురం గ్రామంలో ఈనెల 5వ తేదీన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ గ్రామ ఇన్‌చార్జీలు సిలువరు యేసు, పుట్ట విరేష్ యాదవులు తెలిపారు.ఆదివారం మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమపథకాలు అభివృద్ధి పథకాలని ప్రజల్లోకి తీసుకువెళ్లి రాబోయే ఎన్నికల్లో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి మన గ్రామంలో అత్యధిక ఓట్లు వేయించే బాధ్యత కార్యకర్తలు నాయకులపై ఉందన్నారు. రేపు జరగబోయే ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాకోళ్ళ సతీష్ యాదవ్, ఎంపీటీసీ రాంపల్లి కృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ కొండస్వామి, గ్రామ అధ్యక్షులు గౌటిసతీష్, నాయకులు రావుల భూమయ్య మాజీ సర్పంచ్ రాములు, రాంపల్లి సోములు, బక్కయ్య, జక్కుల మల్లేష్‌యాదవ్, గోమకంటి సోములు, రావులచింటూ పాల్గొన్నారు.

పదోతరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



సోమవారం నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చీఫ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని మూడు సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు.బాలుర ఉన్నత పాఠశాలలో 200 మంది,బాలికల ఉన్నత పాఠశాలలో 150 మంది,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 200 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు హాజరుకానున్నారన్నారు.పరీక్షలు రాసే విద్యార్థులు హాల్‌టికెట్లు చూపించినట్లయితే ఆర్టీసీ బస్సులో ఫ్రీ ప్రయాణం చేయొచ్చన్నారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఉదయం 9 గంటల నుండి పరీక్ష కేంద్రాల్లోకి చేరుకోవాలి.9 గంటల నుండి 9:30 వరకు ఓఎంఆర్ షీట్ విద్యార్థులు పూర్తి చేయాల్సి ఉంటుందని, తదుపరి తొమ్మిదిన్నరకు పరీక్షాపత్రాన్ని విద్యార్థులకు అందజేస్తారన్నారు.విద్యార్థులకు మంచినీటి వసతి తో పాటు వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నామని ఉదయం తొమ్మిదిన్నర నుండి 12:30 వరకు పరీక్షలు నిర్వహణ ఉంటుందని చీఫ్ సూపరింటెండెంట్లు శ్రీనివాస్‌రెడ్డి, పురుషోత్తమ్‌రెడ్డి, ప్రసాద్ తెలిపారు.

5న ఆత్మీయసమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం



మండలంలోని చీకటిమామిడి గ్రామంలో ఈనెల 5వ తేదీనజరిగే ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి కోరారు.మండలంలోని చీకటిమామిడి గ్రామంలోని శ్రీ బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం సర్పంచులు ఎంపీటీసీలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 5వ తేదీన జరిగే ఆత్మీయ సమ్మేళనంలో కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంత చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెంకటేష్‌గౌడ్, భువనగిరి మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ సత్యనారాయణ, ఆత్మీయ సమ్మేళనం ఇన్‌చార్జి మచ్చ శ్రీనివాస్‌గౌడ్, మహిళా అధ్యక్షురాలు కవిత, మండల యూత్ ప్రధాన కార్యదర్శి మానుక రాజు యాదవ్, మండల నాయకులు గొడుగు చంద్రమౌళి, బోనం కూర మల్లేశం, శ్రీధర్, శశిధర్ రెడ్డి, ధీరవత్ రమేష్ నాయక్, ఉడతల రాజేష్‌గౌడ్, ఉపసర్పంచ్ దండు యాదగిరి, సుమన్‌నాయక్, పరమేష్‌నాయక్, మాజీ ఎంపీటీసీ వెంకటేష్‌గౌడ్, లక్ష్మారెడ్డి, బాలనర్సింహ,వెంకటేష్, రాజు నాయక్, సోషల్ మీడియా సాయికుమార్, టిఆర్ఎస్ నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఏప్రిల్ 3 న జరిగే దొడ్డి కొమురయ్య జయంతిని, జూలై 4 న జరిగే దొడ్డి కొమురయ్య వర్ధంతులను అధికారికంగా జరుపాలని నిర్ణయించిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.గతేడాది జరిగిన మునుగోడు ఉపఎన్నికల సందర్భంగా రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావును కలిసి దొడ్డి కొమురయ్య జయంతిని అధికారికంగా జరుపాలని యాదవ,కురుమ సంఘం నాయకులు కోరగానే మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.ఇచ్చిన మాట ప్రకారం దొడ్డి కొమురయ్య జయంతిని , మరియు వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం కు, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ కు తెలంగాణ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించిన దొడ్డి కొమురయ్య, రజాకార్ల, భూస్వాములు తుపాకీ గుండ్లకు బలైన తొలి అమరుడని ఆయన అన్నారు. తెలంగాణ రైతాంగ ఉద్యమం ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపిందని, అలాంటి వీరోచిత పోరాటగాథలను పాఠ్య పుస్తకాలలో చేర్చి, భవిష్యత్ తరాలకు అందించాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 3- 2023 సోమవారం రోజున జరిగే దొడ్డి కొమురయ్య 96 వ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

అందరి శ్రమ ఫలితమే ఈ అవార్డు



- ఉత్తమ అవార్డు వెల్లంకి గ్రామ ప్రజలకు అంకితం
- గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట


గ్రామంలోని ప్రజలందరి శ్రమ ఫలితంగానే వెల్లంకి గ్రామపంచాయతీకి స్వయం సమృద్ధి విభాగంలో రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు లభించిందని ఇది గ్రామ ప్రజలందరికీ అంకితం ఇస్తున్నానని వెల్లంకి గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని వెల్లంకి గ్రామపంచాయతీకి రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు వచ్చిన సందర్భంగా ఆదివారం సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి కి గ్రామ ప్రజలు ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా పౌర సన్మానం నిర్వహించారు. అవార్డు పొంది గ్రామానికి తిరిగి వచ్చిన సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డికి గ్రామ ప్రజలు పూలు చల్లుతూ భారీ ర్యాలీ తో స్వాగతం పలికారు. సన్మానం పొందిన అనంతరం సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ డబ్బు సంపాదించగానే సరిపోదని ప్రజాసేవ చేయాలని సంకల్పంతోనే రాజకీయాల్లోకి వచ్చానన్నారు.ఇది మహేందర్‌రెడ్డికి వచ్చిన అవార్డు కాదని, ఇది గ్రామ ప్రజలందరి అవార్డు ఆయన అన్నారు. ఈ పౌర సన్మానాల్లో ఎర్రోళ్ల లక్ష్మమ్మ నరసింహ, ఉపసర్పంచ్ రవ్వా అనసూర్య ఇస్తారి, పిఏసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, ఎంపీడీవో జలంధర్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి పోలగోని యాదయ్య, బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మందడి ఉదయ్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎడ్ల సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచులు వున్న నరసింహ, సత్తిరెడ్డి, గుత్తా నర్సింహారెడ్డి, పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు ఈడెం శ్రీనివాస్, తూటి మురళి, పాశం రామ్‌రెడ్డి, సుదర్శన్‌రావు, ఎడ్ల నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

శ్రమజీవుల రాజ్యం సాధించడమే పాపన్నకు నిజమైన నివాళి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



శ్రమజీవుల రాజ్యం సాధించడమే పాపన్నకు నిజమైన నివాళి అని కేజీకేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు దూపటి వెంకటేష్ అన్నారు. మండలకేంద్రంలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న 313 వర్ధంతి పురస్కరించుకొని పట్టణంలోని ఆయన విగ్రహానికి కల్లుగీత కార్మిక సంఘం ఫెడరేషన్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మెన్ మోరిగాడి చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు మండల అధ్యక్షులు పూజారి కుమారస్వామి, మండల కార్యదర్శి మిట్ట శంకరయ్య ,మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు మోరిగాడి రమేష్, జనగాం శంకరయ్య, వెంకటేష్, గొడిశల సత్యనారాయణ, లక్ష్మణ్, అశోక్, అంజయ్య, గానగాని మల్లేశం, కిష్టయ్య, రాజశేఖర్, రవి, రాజు, మహేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



జోరుగా కొనసాగుతున్న కాంగ్రెస్ గ్రామఅధ్యక్షుల నియామకం


నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని మన్నెవారిపంపు, జమ్మాపురం గ్రామాలలో నేడు నూతన గ్రామ శాఖ అధ్యక్షులు ఎన్నుకున్నట్లు కాంగ్రెస్ మండల కోర్ కమిటీ సభ్యులు తెలిపారు.ఆదివారం జమ్మాపురం అధ్యక్షులుగా పామిశెట్టి సుధాకర్, ఉపాధ్యక్షులుగా వసల సునీల్ పామిశెట్టి భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా చిన్నబత్తినిప్రసాద్, మన్నేవారిపంపు గ్రామ శాఖ అధ్యక్షులుగా గుండ్ల రాజశేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా గుజ్జ నర్సింహ,గంగాదేవి కొండల్, ప్రధానకార్యదర్శిగా బోయిని మల్లేశంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికలలో భువనగిరి ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, చిక్కుల వెంకటేష్, పిన్నంరాజు, వళ్ళందాస్ ఆదినారాయణ, ఎల్లాంల జంగయ్యయాదవ్, పాశం శివానంద్, విటల్ వెంకటేష్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం జర్నలిస్టులు పనిచేయాలి

- టీఎంకేజేయూ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



బడుగు, బలహీన వర్గాల ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి జర్నలిస్టు పనిచేయాలని టీఎంకేజేయూ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ అన్నారు.నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం టీఎంకేజేయూ జిల్లా స్థాయి జర్నలిస్టుల సమావేశం మున్నూరుకాపు సంఘం భవనం ఆవరణలో జిల్లా కన్వీనర్ ఎలుగల కుమారస్వామి పటేల్ అధ్యక్షతన నిర్వహించారు. 2023 డైరీని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు, సంఘం సభ్యులకు , ప్రజలకు చేదోడుగా వాదోడుగా ఉంటూ సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానన్నారు. రానున్న రోజుల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి జర్నలిస్టుల సంఘ సమావేశం ఆలేరు నియోజకవర్గం లోని యాదగిరిగుట్టలో నిర్వహించనున్నామన్నారు. స్టేట్ కోఆర్డినేటర్ తూడి జనార్ధన్ పటేల్ మాట్లాడుతూ జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు, విద్యనాభ్యసించే విద్యార్థులకు సంఘ సహకారం ఉంటుందన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్ సంఘం ద్వారా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. సభను ఉద్దేశించి యోగేశ్వరరావు , ఎం శ్రీశైలం , దాదె వెంకట్ పోరెడ్డి శ్రీనివాస్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం జర్నలిస్టులు ఎలుగలకుమారస్వామి, పటేల్, సురేందర్ పటేల్, కందుల శ్రీనివాస్ పటేల్, ఆధ్వర్యంలో ఆహ్వానితులు డైరీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంగ%శీ% అధ్యక్షులు ఎలుగల స్వామి, ప్రధాన కార్యదర్శి ఎలగల అంజయ్య, నియోజకవర్గ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్, పోరెడ్డి ప్రసాద్, పత్తి రాములు, అనంతుల గురుమూర్తి,పగడాల రాంబాబు, బాలరాజు, రమేష్, రాము సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భువనగిరి ఖిల్లా కోటపై స్వచ్ఛత పనులు

- ఐజీ తరుణ్ జోషి

నవతెలంగాణ-భువనగిరి



స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో భాగంగా భువనగిరి పురపాలక సంఘం పరిధిలో స్వచ్ఛతపై అవగాహన కల్పించేందుకు పోలీస్ ఐజీ తరుణ్‌జోషి, చైర్‌పర్సన్ ఎనబోయిన అంజనేయులు, వైస్ చైర్‌పర్సన్ చింతల కిష్టయ్య, భువనగిరి కోటపై ప్రత్యేక పారిశుధ్య పనులను చేపట్టారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఐజీ తరుణ్ జోషి మాట్లడారు.పట్టణ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛందసంస్థలు, యువకులు అన్ని రంగాల వారు పాల్గొనడం చాలా సంతోషంగా ఉన్నదన్నారు.అందరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.వారసత్వపు ప్రాంతాలను పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం ఆయన్ను మున్సిపల్‌చైర్మెన్, వైస్‌చైర్మెన్లు సన్మానించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ నాగిరెడ్డి స్వచ్ఛ అంబాసిడర్ అన్విత్‌రెడ్డి, అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

భువనగిరిరూరల్ : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన భువనగిరి మండలం పెంచికల్‌పహాడ్ గ్రామానికి చెందిన గోపె చంద్రయ్య (72) కుటుంబ సభ్యులకు శ్రీ చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో 50 కిలోల సన్నబియ్యం ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య యువజన సంఘం సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి నిరుపేద కుటుంబానికి యువజన సంఘం ఆధ్వర్యంలో చేయూతనందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు గోపె మల్లేష్, నర్సింహ, రవి, మహంకాళి, సంజీవ, రమేష్, మహేష్, మధు, శ్రీను, మహేష్, కుమార్, శ్రీధర్, రాజు, క్రాంతి, నర్సింహ, సురేష్, క్రాంతి, దుర్గాప్రసాద్, అరవింద్ పాల్గొన్నారు.

కొత్త బూత్ కమిటీ ఎన్నిక

ఆలేరురూరల్ : ఆలేరు మండలం గొలనుకొండ గ్రామంలో బూతు స్వశక్తి కిరణ్ అభియాన్‌లో భాగంగా శక్తి కేంద్ర స్వల్పకాలిక విస్తర విచ్చేసిన జిల్లా అధ్యక్షులు పీవీ.శ్యాంసుందర్‌రావు ఆధ్వర్యంలో మంతపురి గ్రామం బూత్ నెంబరు 206కు చెందిన కొత్త బూత్ కమిటీని 31 మందితో ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి నందకుమార్, అసెంబ్లీ ఇన్‌చార్జి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు దూసరి రాఘవేంద్ర,బూతు అధ్యక్షుడుశేఖర్, కమలాకర్, అనిల్, సత్తయ్య, ప్రశాంత్, భాస్కర్, భవాని, శివాజీ, నగేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

భూసారం పరీక్షలు మరిచారు

- రెండేళ్లుగా కొనసాగని పథకం
- పర్యవేక్షించని జిల్లా అధికారులు
- నష్టపోతున్న రైతులు
- భూసార పరీక్షలపై అవగాహనా సదస్సులు నిల్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నాణ్యమైన పంట, మంచి దిగుబడులు రావాలంటే భూమి సారవంతంగా ఉండడం ఎంతో ముఖ్యం. నేలలో ఉండే మూలకాలు, సూక్ష్మ పోషకాలు నిర్నిత స్థాయిలో ఉంటేనే ఇది సాధ్యమవుతుంది. గత రెండు సంవత్సరాలకుపైగా రాష్ట్రంలో భూసార పరీక్షలు నిలిచిపోవడంతో అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి భూసార పరీక్షలను చేయడం జిల్లాలో జరగడం లేదు. భూమి లోపల పోషకాలకు సంబంధించిన సమాచారం రైతులకు అందడం లేదు. సుక్ష్మ పోషకాల కోసం పంటల నాణ్యత, పంటల దిగుబడిపై పెను ప్రభావం చూపుతుంది. పంటలు వేసే ముందు భూసార పరీక్షలు చేయించడం అత్యంత ఆవశ్యకం. భూమి ఆరోగ్యాన్ని సూచించె పరీక్షలను క్రమంగా చేయించుకోవాలి. భూమిలో నత్రజని, భాస్వరం, పొటాషియం వంటి కీలకమైన మూలకాలతో పాటు మెగ్నీషియం, బోరాన్, జింక్ వంటి సూక్ష్మ పోషకాలు తగిన మోతాదులో ఉంటేనే పంటలు బాగా పండుతాయి. వ్యవసాయశాఖ అధికారులు వానాకాలం పంటకు ముందు పరీక్షలు జరిపి రైతులకు ఫలితాలను అందించాలి. కానీ ఎన్ఎంఎస్ఏ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఆపివేయడంతో జిల్లాలోని వ్యవసాయశాఖ అధికారులు భూసార పరీక్షలపై శీతాల కన్ను వేశారు. ప్రస్తుతం యాసంగి పంట కూడా చేతికి వచ్చే సమయం ఆసన్నమైంది. రెండు నెలల పాటు భూములు ఖాళీగా ఉంటాయి. భూసార పరీక్షలు చేసే తగిన పరిస్థితులు ఇవే. అయినా భూసార పరీక్ష కేంద్రాలలో, ప్రయోగశాలలో యంత్రాలు, మట్టి నమూనా సేకరణ పరీక్షలు వంటి ముందస్తు కార్యాచరణ ఇంకా సిద్ధం కాలేదు. నల్లగొండ జిల్లా కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను నిర్మిస్తున్న కారణంగా భూసార పరీక్షల కేంద్రాన్ని వ్యవసాయశాఖ కార్యాలయానికి తరలించారు. నేటికీ అక్కడ పరీక్షలు చేయడం ప్రారంభించలేదు. జిల్లాకు సంబంధించిన రైతులు, పరీక్షల నిమిత్తం మిర్యాలగూడలో గల ల్యాబ్‌కు మట్టి నమూనాలను తామే స్వయంగా తీసుకువెళ్లడం ఇబ్బందిగా మారింది. వ్యవసాయ విస్తరణ అధికారులు గతంలో 2,500 వరకు నమూనాలను సేకరించి రైతులకు ఫలితాలు అందించారు. రసాయన ఎరువుల వాడకం గణనీయంగా పెరిగింది. దీనివల్ల భూమి స్థితిలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. నేలలో సేంద్రియ కర్బనం తగ్గిపోవడంతో పంట దిగుబడిని ఎక్కువ ఇచ్చే శక్తిని భూమి కోల్పోతుంది. ఎరువుల ధరలు పెరగటం వల్ల యూరియా వాడకం అధికమై చీడపీడల భారం పెరుగుతోంది. ఇలాంటి ప్రతికూల పరిస్థితులు తొలగించాలంటే తక్షణం భూసార పరీక్షలు చేయించుకుని ఫలితాలను అనుగుణంగా ఎరువులను చల్లుకోవాల్సిన అవసరం ఉందని వ్యవసాయ శాఖ నిపుణులు పేర్కొంటున్నారు. త్వరలోనే భూసార పరీక్షలకు సన్నద్ధం అవుతామని ప్రభుత్వం నుండి గైడ్లైన్స్ రావాల్సి ఉందని అందుకోసం ఎదురు చూస్తున్నామని అధికారులు పేర్కొంటున్నారు. కాగా రైతులు మాత్రం వీలైనంత త్వరగా భూసార పరీక్షలు చేయాలని, నల్లగొండలో భూసార పరీక్షల కేంద్రాన్ని ప్రారంభించాలని డిమాండ్



చేస్తున్నారు.

జిల్లాలో పంటల సాగు...

నల్లగొండ జిల్లాలోని 33 మండలాలలో సుమారు 4.50 లక్షల మంది రైతులు వానాకాలంలో 5,04,208 ఎకరాలలో వరి, 6,45,775 ఎకరాలలో పత్తి, 75 ఎకరాలలో వేరుశనగ, 3,273 ఎకరాలలో కందులు, 38 ఎకరాలలో మినుములు, 88 ఎకరాల్లో పెసర్లు, 10 ఎకరాలలో ఉలవలు, 731 ఎకరాలలో ఇతర పంటలను సాగు చేశారు. మొత్తంగా వానాకాలంలో 11,54, 198 ఎకరాలలో పంటను సాగు చేశారు. యాసంగిలో 248.02 ఎకరాలలో ఆముదాలు, 20,784.32 ఎకరాలలో పల్లీ, 46.37 ఎకరాలలో శనగలు, 59.14 ఎకరాలలో మినుములు, 54.03 ఎకరాలలో చిన్న శనగలు, 12 59.22 ఎకరాలలో పెసర్లు, 31.24 ఎకరాలలో ఉలవలు మొత్తం 5,81,089.15 ఎకరాలలో పంటలు పండిస్తున్నారు. ఇవి దెబ్బ తినకుండా ఉండేందుకు, అధిక ఉత్పత్తులు పొందేందుకు యూరియా, డీపీఏ, ఎంఓపి, ఎన్పికేఎస్, ఎస్ఎస్పిలను వాడుతున్నారు. ఇవి నేలల సారాన్ని బట్టి వాడాల్సి ఉండగా సొంత వాడకాలు, దుకాణదారుల సూచనల మేరకు వినియోగిస్తున్నారు. దీంతో పెట్టుబడి ఖర్చులు రెట్టింపు అవుతున్నాయి. నేల సారం కోల్పోయి నాణ్యమైన దిగుబడి పొందే వీలు లేకుండా పోయింది. అధిక మోతాదులో రసాయనాలు వాడిన పంట ఉత్పత్తిని వినియోగిస్తున్న ప్రజలు దీర్ఘకాల వ్యాధుల బారినపడి అనారోగ్యం పాలవుతున్నారు.

నిలిచిపోయిన ఎన్ఎంఎస్ఏ పథకం...

వ్యవసాయ శాఖ అధికారులు భూసార పరీక్షలు చేసి ఫలితాల ఆధారంగా ఎరువులు, పురుగుల మందులను వాడే విధంగా రైతులకు అవగాహన కల్పించాల్సి ఉంది. ఏటా వేసవిలో పొలాలకు వెళ్లి మట్టి నమూనాలను సేకరించి పరీక్షలు చేశాక ఫలితాల కార్డులను రైతులకు పంపిణీ చేసేవారు. అయితే గత రెండు ఏండ్లుగా ఈ ప్రక్రియ కొనసాగడం లేదు. కేంద్ర ప్రభుత్వ పథకమైన ఎన్ఎంఎస్ఏ (నేషనల్ మిషన్ సుస్టనేబుల్ అగ్రికల్చర్)లోని సాయిల్డ్ హెల్త్ కార్డు స్కీమ్‌ను సుస్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో 2014-15లో ప్రారంభించారు. 2020-21 వరకు వరుసగా ఐదు సంవత్సరాలు కొనసాగిన ఆ తర్వాత నిలిచిపోయింది. కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని నిలిపివేసింది. ఈ పథకం ఆధారంగా మండల స్థాయిలోని మండల వ్యవసాయ శాఖ అధికారులు సంబంధిత ఏఈఓ (అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ అధికారులు)ను రైతుల వద్దకు పంపి మట్టి నమూనాలను తెప్పించి పరీక్షా కేంద్రాలకు పంపేవారు. గత రెండేళ్లుగా ఈ పథకం నిలిచిపోవడంతో భూసార పరీక్షలకు సంబంధించి రైతులకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు కూడా ఆటకెక్కయి. నల్లగొండ జిల్లా పరిధిలో జిల్లా కేంద్రంతో పాటు మిర్యాలగూడలో కూడా భూసార పరీక్ష కేంద్రాలు ఉన్నాయి. అయితే కొంతకాలంకితం ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం చేపట్టడంతో పరీక్షల కేంద్రాన్ని వ్యవసాయ శాఖ కార్యాలయానికి మార్చారు. కానీ పరీక్షలు చేయడం మాత్రం ఇంకా ప్రారంభించలేదు. భూసార పరీక్షలు చేయించుకోవాలనుకునే రైతులు మిర్యాలగూడలో భూసార పరీక్షల కేంద్రానికి తమ పొలంలోని మట్టి నమూనాలను తీసుకొని నేరుగా వెళ్లవలసిన పరిస్థితి నెలకొంది.

భూమి ఆరోగ్యం బాగుండాలంటే పరీక్షలు చేయించాలి...
శాంతి నిర్మల (ఏడీఏ మిర్యాలగూడ)

పరీక్షలు చేయిస్తే ఆ భూమిలో ఏ పంటకు ఎంత మోతాదులో ఎరువులను వాడాలో తెలిసిపోతుంది. తక్కువ ఎరువులను వాడటం వల్ల భూమి ఆరోగ్యంగా ఉండి అధిక దిగుబడులను ఇస్తుంది. ఎరువుల మీద పెట్టే ఖర్చు, చీడపీడల బెడద కూడా తగ్గుతుంది. గత సంవత్సరం ఎన్ఎంఎస్ఏలోని సాయిల్ హెల్త్ కార్డు స్కీమ్ లేదు. ఈసారి పథకాన్ని కొనసాగించే అవకాశం ఉంది. గైడ్లైన్స్ రాగానే పరీక్షలు చేయడం ప్రారంభిస్తాం.

సర్దార్ సర్వాయి పాపన్న నేటి యువతకు ఆదర్శం

నవతెలంగాణ-రాజపేట

సర్దార్ మొగల్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి గోల్కొండ కోటను ఏలిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయిపాపన్న జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయమని తహసీల్దార్ రవికుమార్ పేర్కొన్నారు.ఆదివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆయన 313 వర్థంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయంలో పారుపల్లి, బొందుగుల, రేణిగుంట,పాముకుంట, కుర్రారం, నమిలె, దూదివెంకటాపురం గ్రామాల్లో పాపన్న వర్థంతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొప్పగాని బాలమణి యాదగిరిగౌడ్, జెడ్పీటీసీ గోపాల్‌గౌడ్, అశోక్‌గౌడ్,మహేందర్‌గౌడ్, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, సీనియర్ లక్ష్మణ్‌గౌడ్, మోత్కుపల్లి ప్రవీణ్, రామచంద్రారెడ్డి, కేదార్‌గౌడ్, జర్నలిస్టు చీర మహిపాల్, శ్రీశైలం, ఉపేందర్,నర్సింహులు పాల్గొన్నారు.

భువనగిరి : భువనగిరి పట్టణంలోని స్థానిక కోటలో ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి ఆయనవర్థంతి సందర్భంగా ఐజీ తరుణ్‌జోసి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.సర్దార్ సర్వాయి పాపన్న ధైర్యసాహసాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఎన్నబోయిన అంజనేయులు, వైస్ చైర్‌పర్సన్ చింతల కిష్టయ్య, మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డి, స్వచ్ఛ అంబాసిడర్ అన్వితారెడ్డి,అధికారులు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

రాజపేట: గౌడసంఘం మండలకమిటీ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని గాంధీచౌరస్తాలో పాపన్న చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్‌కుమార్, ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరిగౌడ్, జెడ్పీటీసీ చామకూరగోపాల్‌గౌడ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఊట్కూరిఅశోక్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నెమిల మహేందర్‌గౌడ్, గౌడ సంఘం మండలాధ్యక్షుడు పాండవుల లక్ష్మణ్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ జెల్లాభిక్షపతిగౌడ్, నాయకులు కేదారిగౌడ్, రజక సంఘం రాష్ట్ర నాయకులు సట్టు తిరుమలేష్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

భువనగిరిరూరల్ : భువనగిరి మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్థంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు నరాల నిర్మల వెంకటస్వామియాదవ్, జెడ్పీటీసీ సుబ్బురు బీరుమల్లయ్య,ఎంపీటీసీ ముత్తిరెడ్డిగూడెం రాంపల్లి క్రిష్ణ, ఎంపీటీసీ తుక్కాపూర్ రాసాల మల్లేశ్, ఎంపీడీఓ గుత్తా నరేందర్‌రెడ్డి,పాల్గొన్నారు.

అదేవిధంగా మండలంలోని వడాయిగూడెం గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్థంతి వేడుకలు టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ ఆధ్వర్యంలో పాపన్న విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గుండు ముత్తయ్యగౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు బబ్బురి పోశెట్టిగౌడ్, ఉపసర్పంచ్ నీలా పోశెట్టిగౌడ్, ఎంపీటీసీ రాంపల్లి కృష్ణగౌడ్, బబ్బూరి యాదగిరిపెద్దగౌడ్, కళ్లెం కృష్ణగౌడ్,బబ్బూరి శ్రీరాములుగౌడ్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్టరూరల్ : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్థంతి సందర్భంగా యాదగిరిపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆ మహనీయుడి చిత్ర పటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం యాదగిరిపల్లి అధ్యక్షులు సీసకృష్ణగౌడ్, ఉపాధ్యక్షులు మిట్ట వెంకటయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి భీమగాని మల్లేష్‌గౌడ్, గౌడసంఘం సభ్యులు పుట్ట వాసుగౌడ్, సుధగాని శ్రీనుగౌడ్,మిట్ట చంద్రమౌళిగౌడ్,శిఖ శ్రీనివాస్‌గౌడ్,దుర్గపతి క్రిష్ణగౌడ్,బబ్బూరి బాల్ నర్సింహాగౌడ్, కోల భిక్షపతిగౌడ్,మిట్ట సత్యనారాయణగౌడ్,గడ్డమీది శంకర్‌గౌడ్,ర్యాకల రాజుగౌడ్,పుట్ట భాస్కర్‌గౌడ్, మిట్ట బాలేష్‌గౌడ్ పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండలకేంద్రంలోని తెలంగాణతల్లి చౌరస్తా వద్ద కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మారగోని శ్రీరామ్మూర్తిగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహనీయుని చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అంతకుముందు తహసీల్దార్ కార్యాలయంలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ బ్రహ్మయ్య పాపన్న చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమాల్లో మాజీ జెడ్పీటీసీ రంగ శంకరయ్యగౌడ్, బీజేపీ మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మినారాయణగౌడ్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్‌గౌడ్, బీజేపీ జిల్లా నాయకుడు దొంకేన రాజుగౌడ్, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు కొక్కొండ నర్సింహులుగౌడ్, పాముల నర్సింహులుగౌడ్, పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : సర్దార్ సర్వాయి పాపన్న వర్థంతిని గౌడసంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి, చిత్రపటాలకు నివాళులర్పించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండ పద్మపర్వతాలు, ఎంపీటీసీ బత్తుల నరేందర్‌రెడ్డి,జూకంటి అనురాధ అనిల్, ఉపసర్పంచులు కంతి మహేందర్, గడ్డమీది నరేష్, నీలరామన్న, పంచాయతీ కార్యదర్శులు రాహుల్, కనకరాజు, స్వప్న సంఘం అధ్యక్షులు లక్ష్మణ్, సభ్యులు మురిగాడి అశోక్, పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : బహుజనులను ఏకం చేసిన గోప్ప వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని మనం ఫౌండేషన్ చైర్మెన్ ఎరుకుల హేమేందర్‌గౌడ్,కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు కోల వెంకటేష్‌గౌడ్ లు అన్నారు.సర్వాయి పాపన్న 133 వ వర్థంతిని గుట్టలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కల్లు గిత కార్మిక సంఘం నాయకులు జిల్లా కమిటీ సభ్యులు కీసరి బాలరాజుగౌడ్,బండకింది ఆంజనేయులుగౌడ్,మండల కమిటీ సభ్యులు గడ్డం చెంద్రం గౌడ్,మండల కమిటీసభ్యులు గుండ్లపాల్లి లింగంగౌడ్,రకాల రాజుగౌడ్,గడ్డమీది రాజాలుగౌడ్, మండలకమిటీ సభ్యులు మచ్చ నర్సింహాగౌడ్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం: మండలకేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, సింగల్ విండో చైర్మెన్ గుదే బాల నరసింహ, సర్పంచ్ రాంపల్లి మహేష్ గౌడ్ ,మచ్చ శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు ఈశ్వర్ గౌడ్ మండల అధ్యక్షులు నీరుగోండబాలరాజు గౌడ్, కట్ట శ్రీకాంత్ గౌడ్, ఆంజనేయులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, బండి బొందయ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మున్సిపల్ కేంద్రంలో సర్దార్ సర్వాయ్ పాపన్నగౌడ్ 313వ వర్థంతిని నిర్వహించారు.పట్టణకేంద్రంలోని సర్దార్ సర్వాయ్ పాపన్నగౌడ్ విగ్రహానికి మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, గౌడసంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్‌గౌడ్, గ్రంథాలయ చైర్మన్ ఉడుగు మల్లేశ్‌గౌడ్, కౌన్సిలర్ బొడిగె అరుణబాలకృష్ణగౌడ్, నాయకులు దండ అరుణ్‌కుమార్, ఉష్కాగుల రమేశ్‌గౌడ్, వరగంటి బోవయ్య, సతీశ్‌గౌడ్, సుర్వి నర్సింహా పాల్గొన్నారు.

వలిగొండరూరల్ :మండలంలోని మునగాల తుర్కపల్లి లో బహుజన వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 313 వ వర్థంతిని గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తుమ్మల పద్మమ్మ, తుమ్మల యుగంధర్ రెడ్డి, కల్లుగీత కార్మిక సంఘం మండల నాయకులు పలుసం స్వామి గౌడ్, గ్రామ సంఘం అధ్యక్షుడు బొమ్మ గాని రామచంద్ర గౌడ్, కల్లుగీత కార్మికులు పలుసం పాండరీ గౌడ్, పలుసం చంద్రమౌళి గౌడ్, బత్తిని వెంకటేశం గౌడ్, కోర కొప్పుల శ్రీనివాస్ గౌడ్, నరేందర్‌గౌడ్, పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: కలువిత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ఘనగాన శంకర్‌గౌడ్,సర్దార్ సర్వాయి పాపన్న యువసేన ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ గారి 313వ వర్థంతి పురస్కరించుకొని పాపన్న విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న యువసేన అధ్యక్షులు పులిపలుపుల మహేష్ గౌడ్ , యూవసేన ప్రధానకార్యదర్శి సీసా రాజేష్ గౌడ్, ఉపాధ్యక్షులు గణగాని రాము గౌడ్, సీసా సత్తయ్య గౌడ్ , సీసా ప్రవీణ్ గౌడ్, మొరిగాడి ఆనంద్‌గౌడ్ పాల్గొన్నారు.

రామన్నపేట: మండలకేంద్రంలోని రహదారి బంగ్లా వద్ద పాపన్నగౌడ్ వర్థంతి నిర్వహించారు.ఈకార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బావండ్లపల్లి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు కునూరు మల్లేశం,సోషల్ మీడియా కన్వీనర్ బైరురామకృష్ణ, ప్రజా నాట్య మండలి నాయకులు కందులహనుమంతు, మండల నాయకులు ఎర్ర కాటమయ్య పాల్గొన్నారు.